


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 36 | వెల : 4 | ఆదివారం 19 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

## ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు**

**న్యూఢిల్లీ,జనవరి18 :**ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు



దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపో యారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించుకున్నారు.

సింగపూర్‌లో

# బిజీగా సీఎం రేవంత్

## మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ

**హైదరాబాద్,జనవరి18:** సింగపూర్‌లో పర్యటి స్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగా ణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ



భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతా ధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

## వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా

## పునఃప్రారంభించినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 18 :** ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశో ధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది.

## ఉగాది నుంచి గద్దర్

# అవార్డుల పంపిణీ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జనవరి18:** ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి



చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాల ను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యత ను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపు ణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

**కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు**

**హైదరాబాద్,జనవరి18 :** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసా గుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన



చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకా రం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

## ఉద్యోగులకు

# జీతాలు ఇవ్వలేని దుస్థితి

**హైదరాబాద్,జనవరి18:** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతిని ధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే



తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నా చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్ ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు.

## తెలంగాణలో టీడీపీని

# బలోపేతం చేస్తాం

## : నారా లోకేశ్

**హైదరాబాద్: జనవరి 18 :** తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగు దేశం పార్టీని మళ్లీ విస్తరిస్తా మని, ఈ దిశగా చర్చలు జరుపు తున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్



వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు.

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్

# భారీ పెట్టుబడి

**రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం**



**హైదరాబాద్,జనవరి18:** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

**మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం**

# మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్

**హైదరాబాద్, జనవరి 18 :** రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పని సరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
తెలంగాణ

డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు.

## సొంత నిధులతో ఎన్టీఆర్

# ఘాట్ నిర్వహణ

**మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం**

**హైదరాబాద్,జనవరి18 :** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను



చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఘనంగా ఎన్ టీ ఆర్ వర్ధంతి వేడుకలు

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానుల మెగా రక్తదానం**

**నంద్యాల:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన దివంగత ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఘనంగా శనివారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ గారి నివాసం నందు ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ రెడ్డి , దినేష్ రెడ్డి, గణపం పుల్లారెడ్డి, అజయ్ , సూరి , బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ్ కుమార్ , కోడూరు సంజీవరెడ్డి , బొమ్మిరెడ్డి, వార్డ్ ఇన్చార్జి శ్రీనివాస యాదవ్ ,పోలూరు నాగేశ్వరరెడ్డి , భగీరథ రెడ్డి, నాగేశ్వరనాయక్, శ్రీనివాస రావు, మనోజ్, కల్యాణ్ , సాయి, హర్షవర్ధన్ రెడ్డి, హేమంత్ ,తేజ తదితర 30 మంది ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానులు, అనుచరులు రక్తదానం చేశారు.

# పేదలకు అండగా నిలిచిన ఆశా కిరణం ఎన్టీఆర్

**- మంత్రి రామానాయుడు**





**విజయవాడ:** తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఆశా కిరణం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం సామాన్యుడికి తెలియచెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. దేశంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడు, స్పూర్తి ఎన్టీయార్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మూరి మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నముండ్ల శ్రీనివాస్ ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**18 న్యూస్ నైన్ గోదావరిఖని రిపోర్టర్:** గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాలక్ష్యం తెలుగు దినపత్రిక రిపోర్టర్ నముండ్ల శ్రీనివాస్ ను మాజీ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి నముండ్ల రాజమ్మ అనారోగ్యంతో జనవరి 11న పరమపదించినారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీనివాస్ స్వగ్రామం సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ (రేగడి మద్దికుంట) గ్రామంలోని అతని నివాసం లో కలిసి ఓదార్చారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ తల్లి రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. శ్రీనివాస్ తల్లి రాజమ్మ మరణించడం తీరని లోటు అని ఆయన అన్నారు.కాగా శ్రీనివాస్ తో పాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని చందర్ వ్యక్తపరిచారు.

# ఫెర్టిలైజర్ షాప్ గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**





**మంథని, జనవరి - 18(న్యూస్ 9):** మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో శనివారం ఎరువుల బస్తాల లారీ ప్రమాదానికి గురి కావడం జరిగింది.ఈ సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించి ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ...మంథని నడి ఒడ్డున గల అంబేద్కర్ చౌరస్తాలో ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అన్నారు.పగటిపూట సమయంలో భారీ వాహనాలను పట్టణం లోపలికి ప్రవేశాలు కల్పించ వద్దని డిమాండ్ చేశారు.ఫెర్టిలైజర్ షాప్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలని కోరారు.గతంలో మున్సిపల్ అధికారులు నాలా పైకప్పు నిర్మాణాలను నాసిరకంగా చేపట్టడం వల్ల పైకప్పు నిర్మాణాలు కూలడంతో లారీ టైర్లు డ్రైనేజీలో ఇరుక్కుపోయాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత అధికారులు కట్టు దిట్టమని చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాశిబుగ్గ సర్కిల్ పరిధిలోని దుకాణాలను బహిరంగ వేళము

**వరంగల్ :** వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఔత్సాహిక నిరుద్యోగులకు మరియు వ్యాపార వేత్తలకు మరియు మహా నగర పాలక సంస్థ లోని ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా కాశిబుగ్గ సర్కిల్ పరిధిలోని దుకాణాలను బహిరంగ వేళము వేయుటకు నిర్ణయించటం జరిగినదని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తెలిపారు.
పోచమ్మమైదాన్లోని షాపు నెం.1 నుండి 6 వరకు 6 షాపులు, కాశీబుగ్గ షాపు నెం. 7,8,9 లు, బొల్లికుంటలోని షాపు నెం.1,2,3,5 దుకాణాలకు,హెడ్ పోస్టాఫీస్ షాపు నెం. 10,11, 13, 14,హెడ్ పోస్టాఫీస్ షాపు నెం. 10,11,13,14,17 నుండి 24 షాపుల వరకు,చార్ బౌలి లోని 1 నుండి 4 షాపుల వరకు, ఎల్లంబాజార్ మార్కెట్ వేళము నిర్వహించనున్నట్లు. ఆసక్తి గల వారు తేది: 22-01-2025 లోగా మీ యొక్క దరఖాస్తునుతో పాటు రూ. 25,000/- డి.డి మరియు రూ?2,00,000/- సాల్వేన్సీ సర్టిఫికెట్ తో సహా 23-01-2025 తేదీన కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలో జరిగే బహిరంగ వేళంలో పాల్గొన వలసిందిగా కమిషనర్ కోరారు.

# స్వర్గీయ ఎన్టీ రామారావు 29 వ వర్ధంతి వేడుకలు

**- బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్దే...**

**- అణగారిన వర్గాలు కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాలే.. - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -18 ( న్యూస్ 9):** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు పటేల్ పట్వారి దొర బాంచేను అనే పరిస్థితుల నుంచి బీసీలకు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఆయనదేనన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల విగ్రహాల వెనుక దాగి ఉన్న చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. ఆనాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు నేలవంక కింద చూసి నడిచే వారని కనీసం పెద్దవాళ్లను తల ఎత్తి చూసేవారు కాదన్నారు. అలాంటి పరిస్థితులను మార్చిన చరిత్ర ఎన్టీఆర్దేనని అన్నారు. ఈనాడు బీసీలు రాజకీయంగా ఇంత ఎత్తు ఎదిగారంటే అందుకు ఎన్టీ రామారావు కారణమన్నారు. ఎన్టీఆర్ రాకముందు కాంగ్రెస పార్టీ తమ చెప్పు చేతల్లో ఉండే వాళ్లను మాత్రమే రాజకీయంగా వాడుకునే వారని, ఎస్సీల్లో రిజర్వేషన్లు ఉన్నా స్వతంత్ర ఆలోచన శక్తి ఉండేది కాదన్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ ఎస్సీలను ముందుకు తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే మనం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. బీసీలు ఎస్సీలు ఎస్టీ మైనార్టీలు ఇప్పటికైనా కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ అరెల్లి కుమార్,కాగితపు సమ్మయ్య,బీఆర్ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, మంథని లక్ష్మాన్,తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని,చేరాలరవీందర్ నేత,జనవరి - 18( న్యూస్ 9):**మంథని నియోజకవర్గం మల్హర్ రావు మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామములో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు శనివారం బహుమతులు అందజేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయ అన్నారు. క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరూ సాధ్యమైనంత వరకు ఎ క్రీడలోనైన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ గలుగుతమన్నారు. యువకులు కేవలం చదువుతోపాటు క్రీడా రంగం లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని అలాగే యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులు,కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ



**భూపాలపల్లి జిల్లా...**గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి శివారు, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్...

# జీడబ్ల్యూఎంసి క్రికెట్ గేమ్స్



**వరంగల్...**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ 2వ డివిజన్ రెడ్డిపురంలోని టి వి ఎస్ ఎస్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జీడబ్ల్యూఎంసి క్రికెట్ గేమ్స్ ను లాంఛనం గా ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే...

# ఫుట్ బాల్ పోటీలను పోలీస్ సిపి అంబర్ కిషోర్ ఝా





**వరంగల్...** మూడవ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 క్రీడా పోటీల్లో భాగంగా కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ పాఠశాల మైదానంలో సెంట్రల్ జోన్, ఆర్మడ్ పోలీస్ విభాగాల మధ్య నిర్వహిస్తున్న ఫుట్ బాల్ మ్యాచ్ ను సిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సిపి ఆటగాళ్లను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.

# మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ



**దౌలతాబాద్** మండల కేంద్రంలో 1 కోటి 54 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, డీఈఓ శ్రీనివాసరెడ్డి తదితరులు.ఈ సందర్భంగా మంత్రివర్యులు కొండ సురేఖ కామెంట్లు :- ఆడపిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. ఉపాధ్యాయులు బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి. విద్యార్థినిలు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నతంగా ఎదగాలి. విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటాలి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చురుగ్గా పాల్గొనాలి. ఈ మోడల్ స్కూల్ కు అవసరమైన సిసి రోడ్డు, స్ట్రీట్ లైట్లు, సోలార్ విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తాము.

# యువత గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని...



**వరంగల్:** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూనియర్ కాలేజ్ లో యువత గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినాము అలాగే మ్యాజిక్ షో చేసినాము . ఈ కార్యక్రమానికి మట్వాడ నవీన్ , కాలేజ్ ప్రిన్స్ పాల్ .సంజీవ్ , సంపత్ , హెడ్ కానిస్టేబుల్స్ బాబురావు, విజయ్ కుమార్ అధ్యాపక బృందం,, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కాలేజ్ యాజమాన్యం మరియు కళాబృందం ఇంచార్జి శ్రీమతి నాగమణి గారు, సభ్యులు, విలియమ్, రత్నయ్య పూల్ సింగ్ , శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు కాలేజ్ స్టూడెంట్స్ మరియు ఇతర హై స్కూల్ పిల్లలు కలిపి మొత్తం 200 మంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది..



**కొమురవెల్లి :** సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తారు. మల్లన్న యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవిని వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈవారం అత్యంత ప్రీతికరం. హైదరాబాద్కు చెందిన వేలాదిమంది యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా అక్కడకు చేరుకుంటారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోకుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరిస్తారు. బోనం తయారుచేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు. మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారుచేసి పట్నంవేసి సహంఫక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యం సమర్పిస్తారు. అలాగే స్వామివారి తోబుట్టువు అయిన ఎల్లమ్మకు బోనాలు నివేదిస్తారు. మరుసటి రోజైన సోమవారం హైదరాబాద్కు చెందిన యాదవ పూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లష్కర్ వారంగా పిలుస్తారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**:: నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్....**

**బల్దియా కు చెందిన వివిధ విభాగాల జట్ల మధ్య ఉత్కంఠ గా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు...**

**వరంగల్...**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన ఉద్యోగులు సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా గౌ.ముఖ్యమంత్రి ప్రత్యేకం గా క్రీడా పాలసినీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారనీ అన్నారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో ఉఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని, కార్పొరేటర్ లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు



కూడా ఇట్టి పోటీల్లో పాల్గొంటారని, మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ పురుష కార్పొరేటర్ లకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్న మని బల్దియా ఉద్యోగులు సిబ్బంది తో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భం గా మేయర్ కమిషనర్ లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయాల్టీ పేరుతో దోపిడికి తెగబడుతున్న ఫంక్షన్ హాల్ యజమానులు

**ఇష్టారీతిన డబ్బులు దండుకుంటూ వినియోగ దారులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



**పటాన్ చేరు :** వివాహాది శుభకార్యాల విషయంలో ఫంక్షన్ హాల్ యజమానులు వినియోగ దారులను నిలువు దోపిడీ చేస్తున్నాయని నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు ఫంక్షన్ హాల్ అలంకరణకు సంబంధిచి ఫంక్షన్ హాల్ యజమాని వద్ద కాంట్రాక్టు తీసుకున్న వ్యకులకు కాకుండా బయటి వ్యక్తుల ద్వారా డెకరేషన్ చేయిస్తే రాయల్టి పేరుతో డబ్బులు దండుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మెట్టుశ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇది ముమ్మాటికి వినియోగదారుల హక్కుల ఉల్లంఘన అని తాము అందించని సేవకు బలవంతంగా డబ్బులు వసూలు చేయడం దారునమని ఇటువంటి సంధర్భాలలో ఫంక్షన్ హాల్ పరిధిలోని గ్రామ కార్యదర్శికి గానీ మున్సిపల్ అధికారుల ఫిర్యాదు చేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది 2019 వినియోగదారుల చట్టం రిస్ట్రిక్టెడ్ ట్రడ్ ప్రాక్టీస్ క్రింద వినియోగ దారుల ఫోరాన్ని కూడా ఆశ్రయించవచ్చని ఆయన పేర్కొనడం జరిగింది

# ఉస్మాన్ నగర్ రైతుల సమస్య పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**రామచంద్రపురం :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ రేడియల్ రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో రైతులు, హెచ్ఎండిఏ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం అందిస్తే భూమిని ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ నుండి వట్టినాగులపల్లి వరకు నిరూపించిన రేడియల్ రోడ్డు అత్యంత కీలకమని తెలిపారు. ఉస్మాన్ నగర్ పరిధిలో కొంతమంది రైతులు భూమి ఇవ్వకపోవడం మూలంగా రోడ్డు పనులు నిలిచిపోయాయని తెలిపారు. భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన టిడిఆర్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు స్పందించిన రైతులు భూములు అందించేందుకు సమ్మతించారు. రైతులను కాపాడుకునే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టి ఉమేష్, పర్సా శ్యామ్ రావు, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత**



**పటాన్ చేరు** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, పాల్గొన్నారు.

# పురపాలికల అభివృద్ధిపై సమీక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**21, 22, 23 తేదీలలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**పటాన్ చేరు** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్ మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 21, 22, 23 తేదీలలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, కమిషనర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగియనున్న నేపథ్యంలో.. పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు.. నూతన పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు జలమండలి ద్వారా చేపట్టిన నూతన



రిజర్వాయర్లను ప్రారంభించడంతోపాటు ఇంటింటికి రక్షిత మంచినీరు పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, జలమండలి జిఎం సుబ్బారాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు :** రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్ చేరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు కౌన్సిలింగ్, జరిమాణాలు, జైలు శిక్షలు

**తీర్పు వెల్లడించిన వేములవాడ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్**
**ప్రకటన విడుదల చేసిన వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్**




**వేములవాడ** శనివారం రోజున మద్యం త్రాగి వాహనం నడిపిన 75 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ జరిపి కోర్టులో హాజరు పరచడం జరిగింది. వేములవాడ కోర్ట్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ నలుగురి వ్యక్తులకు 2 రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయల జరిమానాబీ ఐదుగురు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానాబీ ఏడుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానా బీ 41 మంది వ్యక్తులకు 1500 రూపాయలు జరిమానాబీ 12 మందికి 2500 రూపాయల జరిమానాబీ ఆరుగురికి 2500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వీరప్రసాద్ తెలిపారు..

# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఉచిత పథకాలు





**వేములవాడ** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అఫ్జల్ బేగం, పౌర సరఫరాల శాఖ అధికారిణి వసంత లక్ష్మి, హౌసింగ్ పీడీ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**వేములవాడ:** క్రీడాకారులు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం వేములవాడ పట్టణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన ఎదుర్కొనికి దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. మన ప్రాంతం కబడ్డీ,వాలీబాల్ క్రీడలకు పెట్టింది పెరన్నారు..యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రిడలపట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు.. క్రీడాకారులు మ్యాట్లు కావాలని కోరగానే షాప్ చైర్మన్ శివసేన రెడ్డితో మాట్లాడగా తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు..కబడ్డి,వాలీబాల్ స్టేట్ మీట్ కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చడానికి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. ప్రతిభా ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహకం అందించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.. గతంలో నూకలమర్రి గ్రామంలో స్టేట్ మీట్ నిర్వహించినప్పుడు శ్రీధర్ బాబు వచ్చారని గుర్తు చేశారు..మన ప్రాంతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు..ప్రజా ప్రభుత్వం లో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం చేస్తే ఇతరులు వాట్సాప్ యూనివర్సిటీలో ప్రారంభ%శీ% చేసి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు..ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రి రెడ్డి, జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు రాములు, సెక్రటరీ తిరుపతి,పట్టణ సీఐ వీరా ప్రసాద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సంఘ స్వామి యాదవ్,వకలాభరణం శ్రీనివాస్, కౌన్సిలర్లు , యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు..

# వ్యవసాయ యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి



**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**వేములవాడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా కు సంబంధించిన జాబితా నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. వేముల వాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, చందుర్తి మండ లం జోగాపూర్, వేములవాడ పట్టణంలోని 28, 29 వార్డులు, కోనరావుపేట మండలం ధర్మారంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధి కారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి, వారికి ఆయా పథకాలు అందించాలని సూచించారు. జిల్లా పశు వైద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ , చందుర్తి తహసీల్దార్లు సుజాత, శ్రీనివాస్, విజయ్ ప్రకాష్ రావు, మహేష్, చందుర్తి, ఎంపీడీఓ ప్రదీప్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడ:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ప్రజాపాలన సమయంలో పెట్టుకున్న దరఖాస్తులను ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు వస్తూ ప్రత్యేక కోట కింద ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయడం జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా ఆయా ఆఫీసుల్లో దరఖాస్తు చేసి పోర్టలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కాన్సెప్టే పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడ మేనని పేర్కొన్నారు. అధికారులు ఎవ్వరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదనీ, సర్వే, గ్రామ, వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణనను చేపట్టడం జరిగిందని విప్ చెప్పారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మేలైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పి.డి.గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎమ్మార్వో మహేశ్, ఎంపీడీవో ఎన్ మల్హోత్రా, హౌసింగ్ డిఈలు భాస్కర్, ముజఫర్, ఎంపీడీవోలు శ్రీనివాస్,ఎన్ మల్హోత్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి :** మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగాఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారని ,అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్ తో పాటు ,శాశ్వత లైసెన్స కూడాతీసుకొవలనిసూచించారు . ఇంకాశిక్షణనైపుణ్యాలనుమెరుగుపరచుకోవాలన్నారు.




మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. డి ఆర్ డి ఏ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలునిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్,ట్రైనర్ రామమూర్తి ,నర్సింలు,రవిశేఖర్ పాల్గొన్నారు.

## ఆర్జీ కర్ హత్యాచార కేసులో.. సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించిన సీబీఐ కోర్టు



**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని తెలిపారు.కాగా, గత ఏడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్‌పై హత్యాచార సంఘటన జరిగింది. సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఆగస్ట్ 10న అతడ్ని అరెస్ట్ చేశారు. కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీ బీఐ చేపట్టింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.మరోవైపు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ఈ కేసులో 120 మంది సాక్షులను సీ బీఐ విచారించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని కోర్టులో వాదించింది. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. దీంతో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. నిం దితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని కోర్టు వెల్లడించింది.

## ఢిల్లీలో అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితం.. కేజ్రీవాల్ ఎన్నికల హామీ




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు.కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు. వారు ఎలాంటి సబ్సిడీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని పరిష్కరించడానికి తాము ప్రయత్నిస్తామని కేజ్రీవాల్ తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని ఇంటి అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.మరోవైపు ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావాలని ఆప్ ఆశిస్తున్నది.

## వైసీపీ వల్లే విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది : మాజీ మంత్రి అమర్నాథ్



**అమరావతి :** విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయడం వల్లే ప్రైవేటీకరణ ఆగిందని వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. విశాఖలో ఆయన మీడియాతో శనివారం మాట్లాడారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మొదటి నుంచి వైఎస్ జగన్ వ్యతిరేకమని తెలిపారు. నిన్న కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్రకటించిన రూ. 11,440 కోట్ల ప్యాకేజీ కేవలం ఆక్సిజన్‌లా పనిచేస్తుందని అన్నారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ కేవలం అప్పులకే సరిపోతుందని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉందని తెలిపారు. ప్లాంట్‌ను కాపాడాలని ఉద్దేశ్యం ఉంటే ప్రైవేటీకరణ జరగదని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు.స్టీల్ ప్లాంట్‌కు ట్యాక్స్ హాలీడే ఇవ్వాలని, ప్లాంట్‌ను సేయిల్‌లోవిలీనం చేయాలని, సొంతంగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి పాలన వచ్చిన తరువాత కార్మికులకు జీతాలు ఇవ్వలేదని, ఉద్యోగులను తొలగించారని ఆరోపించారు.గతంలోనూ ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్లాంట్‌లో వీఆర్ఎస్‌ను ఎందుకు తీసుకువచ్చారని, 25 వేల మందితో నడవాల్సిన ఉండగా 10వేల మందితో నడుస్తుందని వివరించారు. ఇంకా ఉద్యోగులను తొలగిస్తే ప్లాంట్ ఎలా నడుస్తుందని ప్రశ్నించారు.

## 737 మంది పాలస్తీనియన్ల విడుదల.. ప్రకటించిన ఇజ్రాయెల్ ఇజ్రాయెల్



**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణకు సయోధ్య కుదరడంతో బందీల విడుదలకు మార్గం సుగమమైంది. ఆదివారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడుతలో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న 737 మంది పాలస్తీనియా పౌరులను విడిచిపెట్టనున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. వారంతా దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న బందీలు, ఖైదీలను విడుదల చేయనున్నట్లు ఆ దేశ న్యాయ శాఖ ప్రకటించింది. వారిని ఆదివారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేస్తామని, అందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. కాగా, గతంలో 95 మందిని విడుదల చేస్తున్నట్లు ఓ జాబితాను ఇజ్రాయెల్ విడుదల చేసింది. అందులో ఎక్కువగా మహిళలే ఉన్నారు.అయితే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ క్యాబినెట్ శనివారం ఉదయం ఆమోదం తెలిపింది. దీంతో 737 మంది బందీలను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ క్యాబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను హమాస్ ఇజ్రాయెల్‌కు అప్పగిస్తుంది. అదేవిధంగా, తమ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను ఇజ్రాయెల్ విడుదల చేయనుంది. బందీల్లో తొలి బృందాన్ని ఆదివారం విడుదల చేయడంతో ఈ ఒప్పందం అమల్లోకి వస్తుంది.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి.. మరో ఐదుగురి పరిస్థితి విషమం




**అమరావతి :** ఏపీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. విజయ నగరం జిల్లా మదుపాడ సమీపంలోని జాతీయ రహదారిపై ఆగిఉన్న లారీని ప్రైవేట్ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఐదేళ్లలోపు చిన్నారితో పాటు మరో ప్రయాణికుడు మృతి చెందాడు. మరో 15 మందికి గాయాలు కాగా ఐదుగురి పరిస్థితి విషమంగా మారింది. ప్రయాణికులు 2 గంటల పాటు బస్సులోనే చిక్కుకోవడంతో పోలీసులు క్రేన్ సాయంతో బస్సును బయటకు తరలించారు.

# మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు శ్రీనివాస్ గౌడ్ సవాలు



**మహబూబ్‌నగర్ :**కాంగ్రెస్ నేతలను కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వు తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ విమ ర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు సాగునీటి రంగం విషయంలో చేసిన పాపాలు తవ్వితే పుట్టల నుంచి పాములు వచ్చినట్టు వస్తాయని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా మధ్యంతర ఉత్తర్వులు ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోనే మహ బూబ్‌నగర్ అభివృద్ధి జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ ఏ పనిచేయలేదని అనే మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా సరే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాలు విసిరారు.విభజన చట్టం సెక్షన్ 89 కాంగ్రెస్ తెచ్చింది కాదా.. దాని ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకుంటే బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులు వచ్చేవా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే సెక్షన్ 3 ప్రకారం నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కేసీఆర్‌ను ఇంకా విమర్శిస్తూ ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని ఆయన కొనియాడారు.కేసీఆర్ హయాంలో పాలమూరులోని పది లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒకసారి రికార్డులను తెప్పించుకోవాలని సూచించారు. పాలమూరు నుంచి వలసలు తగ్గించింది కేసీఆర్ కాదా ని ప్రశ్నించారు. పాలమూరు వెనకబడటానికి ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్‌దే పాపం అని ఆయన విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపడానికి కుట్రదారులు ఎవరో ముందు ఉత్తమ్ కనిపెట్టాలని అన్నారు.పెట్టిన మోటార్లు, కట్టిన రిజర్వాయర్లు, తవ్విన కాలువలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మోటార్లు స్విచ్ ఆన్ చేసి నీళ్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరమేమిటి అని నిలదీశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెస్ మంట గలిపితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. లక్ష కోట్లు కేటాయించి అయినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ముందు ఆ పని చేయాలని అన్నారు. పాలమూరు ప్రాజెక్టుల పై కాంగ్రెస్ నేతలు ముందు రాజకీయాలు మానాలని హితవుపలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ప్రాజెక్టు పనైనా ముందుకు సాగిందా అని నిలదీశారు. పాలమూరు కడుపుగొట్టి వేరే ప్రాంతాలకు నీళ్లు ఇస్తామంటే ఒప్పుకోమని స్పష్టం చేశారు.కర్ణాటక ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి చేస్తుంటే ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. తమ మీద విమర్శలు చేయడం మాని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హితవు పలికారు. నదీజలాలపై తమిళ నాడు రాజకీయ పార్టీలు ఏక తాటి పై ఉన్నట్టే తెలంగాణలో పార్టీ లు ఒక్కటై పోరాడాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ ఎన్నికల సభల్లో హామీ ఇచ్చారని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. బీజేపీ నేతలు ఆ హామీపై మౌనంగా ఉన్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం బీజేపీ నేతలు మోదీ దగ్గరకు అఖిల పక్షాన్ని తీసుకెళితే తాము కూడా వస్తామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.పదేళ్ల కేసీఆర్ పాలనలోనే మహబూబ్‌నగర్ అభివృద్ధి జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్ నగర్ అభివృద్ధికి సజీవ సాక్ష్యాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. విమర్శించే వారు వాటిని చూసి మాట్లాడాలని హితవు పలికారు. మొన్నటి దాకా బీఆర్ఎస్ లో ఉన్న జూపల్లి ఇవాళ తమ మీద విమర్శలు చేస్తే ప్రజలు ఒప్పుకోరని అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ కోసం పుట్టిన పార్టీఅని అన్నారు. తెలంగాణ కు బీఆర్ఎస్ చేసిందేమిటో ప్రజల ముందు ఉందని చెప్పారు. బీఆర్ఎస్ ఏ పనిచేయలేదని అనే మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా సరే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాలు విసిరారు.

# రోజూ ఇలా చేయండి చాలు.. మీ కిడ్నీలు సేఫ్‌గా ఉంటాయి




**హైదరాబాద్:** మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఒకటి. కిడ్నీలు నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. ఇవి మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపుతూనే ఉంటాయి. ఈ క్రమంలో మనం నిద్రపోయినా కూడా కిడ్నీలు పనిచేస్తూనే ఉంటాయి. అందుకనే ఉదయం నిద్ర లేవగానే మనం మల మూత్రాలను విసర్జించాల్సి వస్తుంది. అయితే ప్రస్తుత తరుణంలో మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఇతర కారణాల వల్ల చాలా మందికి కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా చాలా మందికి కిడ్నీలు పాడవడమో లేదా కిడ్నీ స్టోన్స్ రావడమో జరుగుతోంది. అయితే రోజూ ఉదయం పలు జాగ్రత్తలను పాటిస్తే చాలు.. దాంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఉదయం కొన్ని అలవాట్లను పాటిస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక ఆ అలవాట్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది బెడ్ టీ లేదా కాఫీ తాగుతారు. ఇలా తాగడం మంచిది కాదు. దీంతో శరీరంపై భారం పడుతుంది. ముఖ్యంగా కిడ్నీలపై ఒత్తిడి పడుతుంది. అలా కాకుండా ఈ పానీయాలకు బదులుగా గోరు వెచ్చని నీటిని ఒక లీటర్ మోతాదులో తాగాలి. దీంతో కిడ్నీల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలపై భారం పడకుండా ఉంటుంది. రోజంతా కిడ్నీలు ఆరోగ్యంగా, చురుగ్గా పనిచేస్తాయి. వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపిస్తాయి. అదేవిధంగా రోజూ వ్యాయామం చేయడం వల్ల కూడా శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాల్సి ఉంటుంది. కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ అయినా చేయాలి. దీంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.ఆహారం..కిడ్నీలకు మేలు చేసే ఆహారాలను తినడం వల్ల కూడా కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. ముఖ్యంగా బెర్రీలు, ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్ వంటి వాటిని ఉదయం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కిడ్నీల పనితీరును మెరుగు పరుస్తాయి. కిడ్నీల వాపులు తగ్గేలా చేస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. ఇవి కిడ్నీలలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోయేలా చేస్తాయి. దీంతో కిడ్నీలకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.హెర్బల్ టీలు..హెర్బల్ టీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. హెర్బల్ టీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు పోయేలా చేస్తాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. ఫలితంగా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. షుగర్ ఎక్కువగా ఉండే కిడ్నీలపై భారం పడుతుంది. పదే పదే మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. దీంతో కిడ్నీలు ఎక్కువగా పనిచేస్తాయి. దీర్ఘకాలంలో ఇలా జరిగితే కిడ్నీలు ఫెయిల్ అవుతాయి. కనుక షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలి. ఇలా కొన్ని చిట్కాలను, జాగ్రత్తలను పాటిస్తే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీల పనితీరు మెరుగు పడడమే కాక, కిడ్నీ స్టోన్లు కూడా రాకుండా అడ్డుకోవచ్చు.

# అమ్మకానికి హౌసింగ్ బోర్డు స్థలాలు.. వేలం పాటను అడ్డుకుంటామన్న ఎమ్మెల్యే మాధవరం



**హైదరాబాద్:** అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఫ్లాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరుగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.అమ్మకానికి సర్కారు భూములుఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఫ్లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ప్లాట్లు (100-500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు.వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ఫ్లాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ఫ్లాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ఫ్లాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ఫ్లాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ఫ్లాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది.ఆర్థికలోటును పూడ్చుకొనే యత్నంఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ఫ్లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది. నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడింది. ఈ లోటును స్థలాలు, ఫ్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.


# రోజూ ఈ పనులు చేస్తే చాలు.. మీ మెదడు కంప్యూటర్‌లా యాక్టివ్‌గా ఉంటుంది



**హైదరాబాద్:**మన శరీరంలోని అవయవాల్లో మెదడు అత్యంత ముఖ్యమైన భాగం అని చెప్పవచ్చు. మన శరీరానికి అందే ఆక్సిజన్ లేదా శక్తిలో దాదాపుగా 20 శాతం వరకు మెదడు ఉపయోగించుకుంటుంది. మెదడు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. అందుకనే మనం యాక్టివ్‌గా పనిచేయగలుగుతాం. చురుగ్గా ఉండగలుగుతాం. మనం నిద్రించినా కూడా మన మైండ్ ఎల్లప్పుడూ అలర్ట్‌గానే ఉంటుంది. అయితే వయస్సు మీద పడే కొద్దీ మతిమరుపుతోపాటు జ్ఞాపకశక్తి తగ్గదల, ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా మందికి ఉంటున్నాయి. ఇవి కూడా మెదడు సమస్యలకు కారణం అవుతున్నాయి. కానీ ఇప్పుడు చెప్పబోయే పలు చిట్కాలను పాటిస్తే దాంతో మెదడును ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతో ఒత్తిడి, ఆందోళన కూడా తగ్గుతాయి. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలి..నిత్యం మనం ఏదో ఒక విషయాన్ని నేర్చుకుంటూ ఉండాలి. దీని వల్ల మైండ్ ఎల్లప్పుడూ షార్ప్‌గా ఉంటుంది. మెదడుకు నిరంతరం పని కల్పించాలి. ఏదో ఒక కొత్త అలవాటును నేర్చుకోవాలి. లేదా ఒక కొత్త భాష, కొత్త కోర్సు ఇలా ఏదో ఒకటి నేర్చుకోవాలి. దీంతో మెదడుకు ఎల్లప్పుడూ పని ఉంటుంది. మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. చురుగ్గా పనిచేస్తుంది. దీంతో మతిమరుపు రాదు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కూడా పెరుగుతాయి. అదేవిధంగా రోజూ తగినంత నిద్ర కూడా అవసరమే. రోజూ కనీసం 7 నుంచి 9 గంటలపాటు నిద్రించాలి. నిద్రించడం వల్ల మెదడు రీచార్జి అవుతుంది. కణాలకు పునరుత్తేజం లభిస్తుంది. మెదడు కణాలు యాక్టివ్‌గా మారుతాయి. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. కనుక రోజూ తగినన్ని గంటలు నిద్ర ఉండేలా చూసుకోవాలి. మీరు ఎంత బిజీగా ఉన్నప్పటికీ నిద్ర విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు. కచ్చితంగా తగినన్ని గంటలపాటు నిద్రించాలి.తీసుకునే ఆహారాలు కూడా..మనం తీసుకునే ఆహారం కూడా మన మెదడు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మనం కొవ్వు పదార్థాలు, నూనెలో వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్, బేకరీ పదార్థాలు, మాంసం అతిగా తిన్నా, మద్యం అతిగా సేవించినా, పొగ తాగినా మెదడు మొద్దుబారిపోతుంది. మెదడు చురుగ్గా ఉండదు. దీంతోపాటు బద్దకం కూడా వస్తుంది. మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు ఆహారం కూడా ఎంతగానో దోహదపడుతుంది. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలను తింటుండాలి. అలాగే తృణ ధాన్యాలు, చేపలు, వాల్ నట్స్, ఓట్స్, బాదంపప్పు, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు వంటి ఆహారాలను తింటుండాలి. ఇవి మెదడుకు కావల్సిన పోషకాలను అందజేస్తాయి. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు.వ్యాయామం తప్పనిసరి..

రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వ్యాయామం కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. కనీసం 30 నిమిషాల పాటు రోజూ వాకింగ్ చేస్తే మూడ్ మారుతుంది. శరీరంలో హ్యాపీ హార్మోన్లు రిలీజ్ అవుతాయి. ఇవి మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అలాగే మెదడును యాక్టివ్‌గా ఉంచుతాయి. కనుక రోజూ వ్యాయామం తప్పనిసరి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే పజిల్స్‌ను నింపడం, పుస్తకాలను చదవడం, చెస్ ఆడడం, కొత్త అంశాలను నేర్చుకోవడం వంటి పనులు చేయాలి. దీని వల్ల మెదడుకు తగినంత శ్రమ లభిస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తే మెదడును ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వృద్ధాప్యంలోనూ మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కోల్పోకుండా ఉంటారు.

# వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న అద్భుత దృశ్యం..! ఈ నెల 22 నుంచి ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు..!




**హైదరాబాద్:** ఈ నెల 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి.గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు.వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొం టున్నారు.ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవ రుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహా యం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసే ందుకు టెలిస్కోప్ అవసరమ వుతుంది.సూర్యాస్తమయం తరా ్వత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు.శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.ఈ అరుదైన దృశ్యాన్ని అమెరికా, మెక్సికో, కెనడా, భారత్‌లో చూసేందుకు అవకాశం ఉంది. జనవరి 22 నుంచి 31 వరకు మాత్రమే స్పష్టంగా కనిపిస్తాయి. ఆయా గ్రహాలను చూసేందుకు వీలైనంత వరకు ఎక్కువగా చీకటిగా ఉండే ప్రాంతాలకు వెళ్లడం మంచిది. ఎందుకంటే లైట్ల వెలుతురులో అంత స్పష్టంగా కనిపించకపోవచ్చు. అందుబాటులో టెలిస్కోప్ ఉంటే గ్రహాలను మరింత స్పష్టంగా తిలకించేందుకు అవకాశం ఉంటుంది.

# వచ్చే నెలలో డిప్యూటీ సీఎం గా నారా లోకేష్ ?



**అమరావతి :** చంద్రబాబు తరువాత ప్లేస్ లో ఉన్నారు ఆయనను భవిష్యత్తు నేతగా అంతా గురించి గౌరవిస్తున్నారు.నారా లోకేష్ కి ప్రమోషన్ వస్తుందా అది కూడా కేవలం నెల రోజులలో జరుగుతుందా అంటే సాగుతున్న రాజకీయ పరిణామాలు బట్టి చూస్తే అలాగే ఉంది అంటున్నారు. నిజానికి నారా లోకేష్ ఈ రోజుకు టీడీపీలో నంబర్ టూ గా ఉన్నారు. ఆయన స్థానం అక్కడ అత్యంత కీలకం. చంద్రబాబు తరువాత ప్లేస్ లో ఉన్నారు ఆయనను భవిష్యత్తు నేతగా అంతా గురించి గౌరవిస్తున్నారు.ఈ నేపథ్యంలో నారా లోకేష్ కి ప్రభుత్వంలో అంతే ప్రాధాన్యత దక్కుతోంది. జనసేన మంత్రులు ముగ్గురు బీజేపీ మంత్రి ఒకరు మినహాయించి మిగిలిన 19 మంది మంత్రులు సీనియర్లు జూనియర్లు అన్న తేడా లేకుండా లోకేష్ కి చంద్రబాబు తో సరిసమానంగా గౌరవం ఇస్తున్నారు. ఆ మధ్యన లోకేష్ అమెరికా టూర్ కి వెళ్ళి ఏకంగా పద్దెనిమిది మంది కేబినెట్ మంత్రులు అంతా లోకేష్ ఇంటికి వెళ్ళి మరీ ఆయనను అభినందించి వచ్చారు.అలా చూసుకుంటే ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వంలో కూడా అనధికారికంగా లోకేష్ నే నంబర్ టూ అని అంటారు. ఇక కూటమిలో టీడీపీ భారీ భాగస్వామి. ఆ పార్టీకి 134 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అంటే టోటల్ గా ఉన్న 175 సీట్లలో ఇది 76 శాతం గా చెప్పుకోవాలి.ఈ విధంగా టీడీపీ కూటమిలో అత్యంత బలంగా ఉన్నపుడు నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావడానికి అడ్డేముంది. నిజానికి చూస్తే అది ఈపాటికే జరిగి తీరాల్సి ఉంది అని అంటున్నారు. పొరుగున ఉన్న తమిళనాడులో అయిన తొలిసారి సీఎం అయిన స్టాలిన్ తొలిసారి మంత్రి అయిన ఉదయనిధికి మూడేళ్ళ వ్యవధిలోనే డిప్యూటీ సీఎం గా ప్రమోషన్ ఇచ్చారు. మరి నాలుగు సార్లు ఏపీకి సీఎం చంద్రబాబు. లోకేష్ చూస్తే రెండోసారి మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారు.అలాంటిది లోకేష్ కి ఏమి తక్కువ అన్నది టీడీపీ తమ్ముళ్లలో వస్తున్న డిమాండ్ గా ఉంది. అంతే కాదు నారా లోకేష్ కుటుంబంలో కూడా ఇదే రకమైన డిమాండ్ వస్తోంది అని అంటున్నారు. ఒక విధంగా నారా కుటుంబం కోరికమేరకు లోకేష్ కి డిప్యూటీ సీఎం పదవి ప్రమోషన్ గా దక్కనుంది అని అంటున్నారు.ఇక ఈ నెలాఖరు నుంచి మాఘమాసం వస్తుంది. ఆ మీదట అన్నీ మంచి రోజులే. దాంతో ఫిబ్రవరి నెలలో ఒక మంచి ముహూర్తం చూసుకుని నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారు అని అంటున్నారు. ఇదే విషయం టీడీపీలో అతి పెద్ద చర్చగా సాగుతోంది. ఒక విధంగా డిప్యూటీ సీఎం నారా లోకేష్ అవడం ఖాయమని కూడా ప్రచారం హోరెత్తుతోంది.

ఇదిలా ఉంటే టీడీపీ శ్రేణుల మూడ్ ఎలా ఉంది అనడానికి ఒక నిదర్శనంగా కడప జిల్లా సంఘటన చూడాలని అంటున్నారు. కడప జిల్లాలో ఎన్టీఆర్ వర్ధంతి వేళ అక్కడకి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ అయిన శ్రీనివాసరెడ్డి ఇదే విషయం మీద బాబుకు రిక్వెస్ట్ చేశారు. లోకేష్ ని డిప్యూటీ సీఎం గా చేయమని ఆయన కోరడం తో తమ్ముళు అంతా మద్దతు పలికారు.ఇది తమ్ముళ్ల మనసులో ఏముందో అసలు టీడీపీ మదిలో ఏముందో కూడా తెలియచేసే ఉదంతంగా చూస్తున్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ బహిరంగంగా ఈ విధంగా డిమాండ్ చేశారు అంటే కనుక కచ్చితంగా లోకేష్ డిప్యూటీ సీఎం అయి తీరుతారు అని అంటున్నారు.ఇక నారా లోకేష్ కుటుంబం అంతా ఇదే కోరుకుంటున్నారు అని అంటున్నారు. చంద్రబాబు తరువాత నంబర్ టూ ప్రభుత్వంలో కూడా నారా లోకేష్ అన్నది జనాలకు పార్టీ జనాలకు ఒక స్ట్రాంగ్ మెసేజ్ గా వెళ్లాలీ అంటే డిప్యూటీ సీఎం గా లోకేష్ అవడమే బెటర్ అని అంటున్నారునిజానికి చంద్రబాబుకు నాలుగవ సారి సీఎం అయినా ఆయన గతంలో చూసిన అధికార వైభవమే ఇది అని, ఇంతకంటే ఏదీ లేదు అని అంటున్నారు. ఉమ్మడి ఏపీకే సీఎం గా తొమ్మిదేళ్ళ పాటు తిరుగులేని అధికారాన్ని చలాయించిన చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యారు అంటే అదంతా టీడీపీని చక్కబెట్టడానికి లోకేష్ ని ఎలివేట్ చేయడానికి అన్న మాట కూడా ప్రచారంలో ఉంది. లోకేష్ కూడా గతంతో పోలిస్తే బాగా రాణిస్తున్నారు. ఇదే కరెక్ట్ సమయం అని ఆయనను ముందుగా డిప్యూటీ సీఎం గా ప్రమోట్ చేస్తే ఆ తరువాత సీఎం పదవికి ఆయన ఏ విధమైన ఇబ్బంది లేకుండా డైరెక్ట్ గా చేరుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి మాఘ మాసంలో మంచి అని అంటున్నారు

# పందెంలో ఓడి చనిపోయిన కోడికి రూ.1,11,111!




**అమరావతి :** ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు ముగిసి రెండు మూడు రోజులు అవుతున్నా.. ఆ సంబరాల్లోని కోడి పందేలకు సంబంధించిన వైరల్ ఇష్యూస్ మాత్రం కంటిన్యూ అవుతూనే ఉన్నాయి.ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు ముగిసి రెండు మూడు రోజులు అవుతున్నా.. ఆ సంబరాల్లోని కోడి పందేలకు సంబంధించిన వైరల్ ఇష్యూస్ మాత్రం కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. ఈ సందర్భంగా... ఈ సంక్రాంతి పందేల్లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.2,200 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. రూ.కోట్ల మద్యాన్ని తాగారని అంటున్నారు.ఇక... కోడిపందేలకు డబ్బులు పలువురు కాయగూరల సంచుల్లో తీసుకొచ్చిన విషయాలు వైరల్ గా మారాయి. పైగా ఈసారి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మారిన కోడి పెందేల పరిసరాల్లో గుండాటతో పాటు మరికొన్ని జూద క్రీడలు ఏర్పాటు చేయడంతో డబ్బు ప్రవాహం పెరిగిందని అంటున్నారు. ఈ సమయంలో 'పందెంలో ఓడిపోయి చనిపోయిన కోడికి లక్ష' అనే విషయం వైరల్ గా మారింది.అవును... సాధారణంగా పందేంలో పాల్గొనబోయే కోడిపై లక్షలు, కోట్ల రూపాయలు పందేలు కాయడం తెలిసిందే! అయితే.. రొటీన్ కి భిన్నంగా అన్నట్లుగా.. పందెంలో చనిపోయిన పుంజును కూడా లక్ష మారింది.

# తిరుమలలో ప్రత్యేక దర్శన టికెట్ల కోటా షెడ్యూల్ విడుదల



**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఏప్రిల్ నెల కోటాను టీటీడీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం జనవరి 18 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ టికెట్లు పొందిన భక్తులు జనవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని వివరించారు.21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు , ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల ఆర్ధిత సేవా టికెట్లను జనవరి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని వివరించారు.జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్లుఏప్రిల్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్ల కోటాను జనవరి 23న ఉదయం 10 గంటలకు , వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు మార్చి నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జనవరి 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందని తెలిపారు.జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలఏప్రిల్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జనవరి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందని, తిరుమల, తిరుపతిలలో ఏప్రిల్ నెల గదుల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని వివరించారు. భక్తులు వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు కోరారు.

# సోషల్ మీడియాలో పాకిస్థాన్ అనుకూల పోస్టు.. యూపీ యువకుడు అరెస్టు



**లక్నో:** సామాజిక మాధ్యమాలోపాకిస్థాన్ అనుకూల నినాదాలు పోస్టు చేసిన వ్యక్తిని ఉత్తర ప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. యూపీలోని బరేలీలో ఉన్న నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పాకిస్థాన్ జిందాబాద్ అని రాసి పోస్టు చేశాడు. అదికాస్తా వివాదానికి దారితీసింది. తమ మనోభావాలు దెబ్బతీసేలా పోస్టు చేశాడంతూ వినియోగదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆధారాలను సేకరించిన తర్వాత ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజల మనోభావాలను కించపరిచేలా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పాకిస్థాన్ జిదాబాద్ అంటూ స్లోగన్‌ను పోస్టు చేసినందుకు అతడిని అరెస్టు చేశామని బరేలీ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ శర్మ తెలిపారు. ఈ ఘటనలో దర్యాప్తు కొనసాగతున్నదని వెల్లడించారు.

# 30 ఏళ్లుగా ఈ దుర్మార్గులు నన్ను వేధిస్తున్నారు: లక్ష్మీ పార్వతి



**హైదరాబాద్:** గత 30 ఏండ్లుగా ఈ దుర్మార్గులు తనను వేధిస్తున్నారని దివంగత ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి అన్నారు. తన పై మీకు ఎందుకు కక్ష ఎందుకని, తానే తప్పు చేశానని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. లక్షలాది మంది ముందే ఎన్టీఆర్ తనను పెళ్లి చేసుకున్నారని, భార్యగా ఇంటికి తీసుకొచ్చారని చెప్పారు. ఆయన ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనను వదిలేసి వెళ్లిపోయారని చెప్పారు. ఇప్పటికీ నా జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. '29 ఏండ్లుగా ఎన్టీఆర్‌కు దూరమై మనోవేదనకు గురవుతున్నా. నా ఫోన్ నంబర్‌ను ఎవరో టీడీపీ వాళ్లు సోషల్ మీడియాలో పెట్టారు. నిన్నటి నుంచి వరుసగా వెయ్యికిపైగా బెదింపు కాల్స్ వస్తున్నాయి. మీరు అనుకున్నా.. అనుకోకున్నా నేను మీ అత్తగారిని కాదా చంద్రబాబు. ఇలాంటి అవమానం నాకు జరుగుతుందే మీరు చూస్తూ ఉంటారా?. మీకు బాధ్యత లేదా?.

ఇన్నేండ్లు డబ్బులు ఉన్నా లేకున్నా ఎవరినీ చేయిచాచి అడుగలేదు. ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా బతుకుతున్నా. నాపై కక్ష ఎందుకు, నేనేం తప్పు చేశా. ఎన్టీఆర్ పేరుతో మీరంతా లక్షల కోట్లు సంపాదించారు. అలాగే పెద్దాయన్ను సాగనంపారు. నాపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా' అంటూ చంద్రబాబును ప్రశ్నించారు.

# సీపీఆర్ చేసి చిన్నారిని కాపాడిన 108 సిబ్బంది




**మెదక్ :** ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది.వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణలో టీడీపీని పునర్‌నిర్మిస్తాం.. ఏపీ మంత్రి నారా లోకేశ్



**హైదరాబాద్:** తెలంగాణ వ్యతిరేక టీడీపీ రాష్ట్రంలో పాగా వేసేందుకు పావులు కదుపుతున్నది. పార్టీని పునర్‌నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించగా, తాజాగా ఆయన తనయుడు మంత్రి లోకేశ్ కూడా స్పందించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

# 20 నిమిషాల తేడాలో చావు తప్పించుకున్నా : షేక్ హసీనా



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే.కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు. తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# హైదరాబాద్ మెట్రోలో డోనార్ గుండె తరలింపు.. 13 నిమిషాల్లో 13 కిలోమీటర్ల ప్రయాణం




**హైదరాబాద్:** గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో.. హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను.. లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. జనవరి 17వ తేదీన రాత్రి 9.30 నిమిషాల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. నేడు తీర్పు వెలువరించనున్న కోర్టు




**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతాలో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార కేసులో పశ్చిమ బెంగాల్‌లోని సీల్దా కోర్టు నేడు (శనివారం) తీర్పు వెలువరించనుంది. గత ఏడాది ఆగస్టు 9న ఈ హత్యాచార ఘటన జరగ్గా, ఆ మరుసటి రోజే ప్రధాన నిందితుడు సివిక్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేపట్టింది. కాగా, సీల్దా కోర్టు న్యాయమూర్తి అనిర్బన్ దాసు ముందు విచారణ ప్రారంభమైన 57 రోజుల తర్వాత తీర్పు వెలువరించనున్నారు. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి.గతేడాది ఆగస్టు 9న ట్రైనీ డాక్టర్‌పై (31) హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దీంతో కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. ఆగస్టు 13న 120 మందికిపైగా సాక్షుల వాంగ్మూలాన్ని నమోదుచేసిది. 66 రోజుల పాటు విచారణలో సంజయ్ రాయ్ నేరానికి పాల్పడినట్లు తగిన డీఎన్ఏ రిపోర్టులు సహా అనేక ఆధారాలను కోర్టు ముందు ఉంచింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని వాదించింది.

# భార్యతో డిన్నర్.. విడాకుల వార్తలకు చెక్ పెట్టిన ఒబామా.!



అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తన భార్య మిచెల్ ఒబామాతో విడిపోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కుటుంబ జీవితానికి ప్రాధాన్యతను ఇస్తూ.. ఎంతో అన్యోన్యంగా ఉండడంతో పాటు మోస్ట్ పాపులర్ కపుల్‌గా గుర్తింపు తెచ్చుకుంది ఈ జంట. అయితే గత కొన్ని రోజుల నుంచి ఈ జంట విడిపోతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ వార్తలకు ఒక్క ఫొటోతో చెక్ పెట్టాడు ఒబామా. శుక్రవారం మిచెల్ బర్త్‌డే కావడంతో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.నా జీవితంను ప్రేమతో నింపిన నా ప్రేయసి మిచెల్ ఒబామాకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నా జీవితంలోని ప్రతి గదిని నీ వెచ్చదనంతో, నాలెడ్జ్‌తో, హాస్యంతో నింపావు. ఇలా చేయడం వలన ఇంకా బాగున్నావు. నీతో జీవిత సాహసాలు చేయడంలో భాగమైనందుకు నేను అదృష్టవంతుడిని అంటూ బరాక్ ఒబామా రాసుకోచ్చాడు.మరోవైపు విడాకులు వార్తలపై మిచెల్ టీం కూడా స్పందించింది. విడాకులు తీసుకోనున్నారని వస్తున్న వెల్లడించింది.

# బిపి మాయం చేసే చిట్కా.. ఇలా తింటే రోగం దూరం



**హైదరాబాద్:** సైన్స్ ను ఉపయోగించి ఈ టెస్ట్ బర్డ్ స్పూన్ ను తయారు చేసింది జపాన్ కంపెనీ. ఇది బ్యాటరీతో పని చేస్తుంది. ఇందులో నాలుగు రకాల సెట్టింగ్లు ఉంటాయి.బిపి మాయం చేసే చిట్కా.. ఇలా తింటే రోగం దూరం..ప్రపంచవ్యాప్తంగా బీపీ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కోట్లాదిమంది బీపి బారిన పడే ఇబ్బందులు పడుతున్నారు. బిపి బారిన పడేందుకు ఉప్పు అతిపెద్ద కారణంగా ఉంటుంది. ఉప్పు లేకుండా వంటలు తినలేని పరిస్థితి నెలకొంది. సాల్ట్ ఎక్కువగా ఉంటే బీపీ పెరుగుతుంది. ఉప్పులో ఎక్కువగా ఉండే సోడియం శరీరంపై చూపించే ప్రభావం ప్రాణాల మీదకు కూడా తీసుకువస్తుందని నిపుణులు చెబుతుంటారు.

దీనికి తోడు కొత్తగా మార్కెట్లోకి రకరకాల పేర్లతో కంపెనీలు సాల్ట్ ప్యాకెట్లు తీసుకువస్తున్నాయి. ఇటువంటి వాటితో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఉప్పు మోతాదుకు మించితే అనేక అనర్ధాలకు దారితీస్తుంది. రోజు ఐదు గ్రాములు వరకు ఉప్పు తినడం శ్రేయస్కరం. అంతకుమించితే అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ భారతీయుల్లో ఎంతోమంది పది గ్రాములు వరకు ఉప్పును రోజువారి తీసుకుంటున్నట్లు అనేక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీనివల్ల అనేక సమస్యలు వ్యాప్తి చెందుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.ముందుగా బ్లడ్ ప్రెజర్ పెరుగుతోంది. కడుపులో క్యాన్సర్లు, గుండె జబ్బులు, ఒబేసిటీ, మహిళల్లో అధిక ఉప్పు తీసుకోవడం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నట్లు చెబుతున్నారు. బిపి వచ్చిందంటే వైద్యులు కూడా ఉప్పు తగ్గించాలని సూచిస్తుంటారు. ఉప్పు లేకుండా తినడం చాలామంది అలవాటు చేసుకోలేక ఇబ్బందులు పడుతూ ఉన్న పరిస్థితి. దీంతో డాక్టర్లు చెప్పిన మాటను చాలామంది విస్మరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల దేశంలో బీపీ రోగుల సంఖ్య పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు జపాన్ కు చెందిన ఒక సంస్థ పరిష్కారాన్ని చూపించింది.క్లాస్ వేగాస్ లో జరుగుతున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షోలో కొత్త రకం స్పూన్ ను సదరు కంపెనీ విడుదల చేసింది. డేటా కన్స్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త ఆవిష్కరణలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది. అదే సిఈఎస్. కిరన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ ను తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తిని కలిగిస్తుంది. వీటిని సూక్ష్మస్థాయిలో ఎలక్ట్రిక్ తరంగాలకు గురి చేయడం ద్వారా ఉప్పు రుచి నాలుకకు తగులుతుంది. ఇలా ఆహారంలో ఉప్పు లేకున్నా, ఒప్పో రుచితో తిన్నామన్న అనుభూతిని కలిగించి ఉప్పువైపు ఆలోచన లేకుండా చేస్తుందని ఈ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.సైన్స్ ను ఉపయోగించి ఈ టెస్ట్ బర్డ్ స్పూన్ ను తయారు చేసింది జపాన్ కంపెనీ. ఇది బ్యాటరీతో పని చేస్తుంది. ఇందులో నాలుగు రకాల సెట్టింగ్లు ఉంటాయి. అభిరుచిక తగ్గట్టు ఎంత ఉప్పు జనాలనుకుంటే ఆ సెట్టింగ్ లో పెట్టుకోవచ్చు. దీనివల్ల ఎటువంటి ప్రమాదం ఉండదని జపాన్ డాక్టర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఇది ఉపయోగించడం వల్ల ఉప్పులేని వంటకాలు తిని ఆరోగ్యంగా తయారయ్యేందుకు అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. భారతీయ మార్కెట్లో ఇంకా విడుదల అవ్వడానికి రెండు మూడు నెలలు సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికే జపాన్, అమెరికా మార్కెట్లో వచ్చేనెల విడుదల చేయడానికి కంపెనీ సిద్ధమవుతోంది. ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ ధర ఇండియా కరెన్సీలో రూ.10000 రూపాయలు. బీపీతో బాధపడే ఎంతోమందికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడెప్పుడు మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తుందని చాలామంది ఆసక్తిగా దీని గురించి తెలిసిన తర్వాత ఎదురుచూస్తున్నారు.

# మరో భారీ ఘనతను సొంతం చేసుకోనున్న భారత్.. అదేమంటే?




**హైదరాబాద్:** ఈ అంచనా భారత రిజర్వు బ్యాంక్.. ప్రభుత్వ అంచనాలకు మించి ఉండటం ఆసక్తికరంగా మారింది.ఒకటి తర్వాత మరొకటి అన్న రీతిలో విజయాల్ని సొంతం చేసుకుంటూ ముందుకు వెళుతున్న భారత్.. మరో ఏడాదిలో భారీ ఘనతను సొంతం చేసుకోనుంది. 2026 నాటికి ప్రపంచంలో జపాన్ ను అధిగమించి నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఈ అంచనాను వాళ్లు వీళ్లు కాకుండా పరిశ్రమల సంఘం.. పీహెచ్ డీసీపీఐ అంచనా వేయటమే దీనికికారణం. మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ ఏకానమీ 6.8 శాతంగా నమోదు కానుందని తేల్చింది. ఈ అంచనా భారత రిజర్వు బ్యాంక్.. ప్రభుత్వ అంచనాలకు మించి ఉండటం ఆసక్తికరంగా మారింది.ఈ ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలు కానున్న సంగతి తెలిసిందే. ఈ ఆర్థిక సంవత్సరంలో (2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31వరకు) వృద్ధి రేటు 7.7 శాతంగా ఉంటుందన్న అంచనా వేశారు. అమెరికా.. చైనా.. జర్మనీ.. జపాన్ ల తర్వాత భారత్ ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది కాస్తా.. తర్వాతి ఏడాదికి జపాన్ ను అధిగమించే పరిస్థితికి వస్తుందని చెబుతున్నారు.ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో 2025-26 వార్షిక బడ్జెట్ ను సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో పీహెచ్ డీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు హేమంత్ జైన్ కీలక ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో పలు ఆసక్తికర అంశాల్ని ప్రస్తావించారు. ప్రస్తుతం రూ.15 లక్షలకు పైనే ఉన్న ఆదాయానికి 30 శాతం పన్ను రేటు వర్తిస్తోంది. అయితే.. ఈ స్థాయి పన్ను రేటును రూ.40 లక్షలకు పైన ఉన్న వారికి మాత్రమే వర్తింపచేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలంటూ పలు అంశాల్ని ప్రస్తావించారు. ఈ పన్ను మినహాయింపు మీద మధ్యతరగతి జీవులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. మరి..నిర్మలమ్మ ఏం చేస్తారో చూడాలి.

# అఫ్జల్ గంజ్ లో కాల్పులు జరిపిన పారిపోయనోళ్లు ఎక్కడ?




**హైదరాబాద్:** ఇప్పటివరకు చోటు చేసుకున్న పరిణామాల్ని చూస్తే.. దుండగులు ట్రైన్ లో పారిపోయి ఉంటారా? లేదంటే రోడ్డు మార్గంలో నగరాన్ని దాటేశారా?సంచలనంగా మారిన అఫ్జల్ గంజ్ కాల్పుల వ్యవహారం ఇప్పటికి మిస్టరీగానే మిగిలింది. బీదర్ లో ఎటీఎం వద్ద కాల్పులు జరిపి.. ఒక ప్రాణాన్ని బలి తీసుకున్న దుండగులు హైదరాబాద్ రావటం.. ప్రైవేటు ట్రావెల్స్ వద్ద వారిని గుర్తించిన వేళ.. కాల్పులు జరిపి పారిపోవటం తెలిసిందే. అయితే.. పోలీసులు వెంటనే స్పందించి భారీ ఎత్తున తనిఖీలు నిర్వహించినప్పటికి వారి ఆచూకీ లభించలేదు. ఈ మిస్టరీ ఇప్పుడు హైదరాబాద్ పోలీసులకు సవాలుగా మారింది. ప్రాథమికంగా లభించిన ఆధారాల ప్రకారం చూస్తే.. ఈ పని చేసింది బిహార్ కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా భావిస్తున్నారు.రోషన్ ట్రావెల్స్ బస్సులో అమిత్ కుమార్ పేరుతో టికెట్ బుక్ చేసుకున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు.. అందులో పేర్కొన్న ఫోన్ నెంబరు మాత్రం అతనిది కాదని తేల్చారు. ఆ నెంబర్ ను విశ్లేషించగా.. అది బిహార్ కు చెందినదిగా తేలింది. ఇదిలా ఉంటే అమిత్ కుమార్ గ్యాంగ్ మీద బిహార్ లో ఇప్పటికే పది హత్య కేసులు ఉన్నట్లుగా హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. నిందితుల్నిపట్టుకోవటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.బీదర్ లో ఎటీఎం సెంటర్ వద్ద కాల్పులు జరిపి.. భారీ ఎత్తున నగదును దోచుకెళ్లిన దుండగులు.. అక్కడి నుంచి తప్పించుకొని హైదరాబాద్ రావటం.. అఫ్జల్ గంజ్ వద్ద ప్రైవేటు ట్రావెల్స్ లో ప్రయాణించేందుకు టికెట్ తీసుకోవటం తెలిసిందే. అయితే.. లగేజ్ ను చెక్ చేసే క్రమంలో భారీగా నోట్ల కట్టలు కనిపించటంతో అనుమానించగా.. ట్రావెల్ సిబ్బందిపై కాల్పులు జరిపి బస్సులో నుంచి దూకి పారిపోవటం తెలిసిందే.ఇలా పారిపోయిన వారు స్వీకార్ హొటల్ వద్ద ఆటో ఎక్కి సిద్దంబర్ బజార్.. ఎంజే మార్కెట్.. ట్యాంక్ బండ్ మీదుగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వైపు పారిపోయినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. సీసీ కెమేరా ఫుటేజ్ ఆధారంగా గుర్తించిన అంశాల్ని పోలీసులు బయటకు పొక్కనీయటం లేదు. అయితే.. వారు ప్రయాణించిన ఆటోను గుర్తించి.. ఆటో డ్రైవర్ ను విచారించారు. ఈ సందర్భంగా ఆటోలో వారు ఏం మాట్లాడుకున్న విషయాల్ని పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే.. ఆ వివరాల్ని పోలీసులు వెల్లడించలేదు.ఇప్పటివరకు చోటు చేసుకున్న పరిణామాల్ని చూస్తే.. దుండగులు ట్రైన్ లో పారిపోయి ఉంటారా? లేదంటే రోడ్డు మార్గంలో నగరాన్ని దాటేశారా? ఇదేమీ కాకుండా పోలీసులను తప్పుదారి పట్టించే ఎదుకు వీలుగా నగరంలోనే నక్కి ఉన్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవు తునాన్నయి. ఈ నేపథ్యంలో ఎవరైనా అనుమా నాస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలంటూ నగర ంలోని లాడ్జీలు.. హొటళ్లు.. వసతి గృహాలకు ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దుండగుల్ని ఉన్నట్లుగా తెలుస్తోంది.

# కాంగ్రెస్ కు మరో ఘోర పరాభవం వెయిట్ చేస్తోందా?




**న్యూఢిల్లీ:** అంతేనా.. హ్యాట్రిక్ విజయంతో ముచ్చటగా మూడుసార్లు అధికారాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఉనికి కోసం పోరు చేయాల్సిన దుస్థితి.కాలం మహా చిత్రమైంది. ఎవరు కింగ్.. మరెవరు బొంగు అన్నది తేల్చేది కాలమే. ఎవరెంత ప్రభావం చూపుతారన్న దానికి కాలానికి మించిన పవర్ ఫుల్ మరొకటి ఉండదనే చెప్పాలి. ఢిల్లీ రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకోవటం కోసం అగ్రపార్టీలు ఇప్పుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూసినప్పుడు అయ్యో అనుకోకుండా ఉండలేం. ఎందుకంటే..ఒకప్పుడు ఆ పార్టీకి ఢిల్లీ కంచుకోట. షీలా దీక్షిత్ నాయకత్వంలో ఢిల్లీలో తిరుగులేని అధిక్యతను కాంగ్రెస్ పార్టీ ప్రదర్శించేది. అంతేనా.. హ్యాట్రిక్ విజయంతో ముచ్చటగా మూడుసార్లు అధికారాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఉనికి కోసం పోరు చేయాల్సిన దుస్థితి.గడిచిన రెండు దఫాలుగా ఢిల్లీ రాష్ట్రాన్ని సొంతం చేసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ.. మూడోసారి విజయం సాధించటం ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆప్ జోరుకు బ్రేకులు వేసి.. అధికారాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు తపిస్తున్నారు. ఇలాంటి వేళలో కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉనికి కోసం పోరాడుతుంది. అధికారం మీద ఎలాంటి ఆశలు పెట్టుకోని ఆ పార్టీ.. గౌరవప్రదమైన సీట్లు దక్కితే చాలు అన్నట్లుగా ఉంది.అయితే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి సింగిల్ డిజిట్ సీట్లు రావటం అసాధ్యమంటున్నారు. పేరుకు ముక్కోణ పోటీ అన్నట్లు ఉన్నా.. అసలు పోరు మాత్రం అధికార ఆమ్ ఆద్మీ పార్టీ.. బీజేపీకి మధ్యనే ఉంటుందని చెబుతన్నారు. కేసుల నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్.. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే మాత్రం తాను ముఖ్యమంత్రి పదవిని చేపడతానని చెప్పటం తెలిసిందే.ఇదిలా ఉండగా ఎన్నికల వేడి పార్టీల మాటల్లో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతుండగా.. ఫలితాలు 8 తేదీన విడుదల కానున్నాయి. ఎన్నికల ప్రచారం అంతకంతకూ పెరుగుతోంది. దీంతో..పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం అంతకంతకూ ముదురుతోంది. ఢిల్లీలో కాంగ్రెస్ కు దిక్కులేదని.. ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు.

# అమ్మవారి పాదాల వద్ద సమాచార హక్కు చట్టం ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ

**అందరూ అవగాహన పొందాలి**
**చైతన్యం పొందాలి**
**అమ్మవారి భక్తుడు,ఉద్యమకర్త బొడ్డేడ ప్రజలకు పిలుపు**



**అనకాపల్లి బీ జనవరి 18, :**సమాచార హక్కు చట్టంపై అందరూ అవగాహన పొందాలని సమాచార హక్కు ఉద్యమ కార్యకర్త బొడ్డేడ జగ్గఅప్పారావు (జగన్) హితవు పలికారు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి నూకాలమ్మ దేవస్థానం నూకాంబికా అమ్మవారి పాదాల వద్ద సమాచార హక్కు చట్టం ప్రత్యేక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉద్యమ కార్యకర్త జగ్గఅప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన, చైతన్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా అందురూ తమ వంతు ఆలోచన చేయాలని, ప్రయత్నం చేయాలని సంసిద్ధంగా తయారు కావాల్సిన ప్రాముఖ్యత ఉందని,సమాచారం పొందే విధానం తెలుసుకొవాలన్నారు.చట్టం వివరాలు సమగ్రంగా తెలుసుకోని అవగాహన పొందాలని ప్రజానికానికి చైతన్యపరుస్తూ,ఉత్తేజం కల్పిస్తూ ప్రజలకు పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సూరిశెట్టి నరసింగరావు (పైసా) అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# గంజాయి పై అవగాహన సదస్సు నాటు సారాయి స్థావరాలపై దాడులు: కాగజ్నగర్ ఎక్సైజ్ సి ఐ





**బెజ్జూర్ :జనవరి 18 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని లంబాడిగూడ, సలుగుపల్లి, రెబ్బెన గ్రామాల్లోని నాటుసారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి (40) లీటర్ల నాటుసారాయిని స్వాధీన పరచుకుని, (7) కేసులు నమోదు చేసి (800) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి నాటు సారాయి, గంజాయి వలన కలిగె దుష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు నిర్వహిం చడమై నది. (14) మంది నేరస్తులని బెజ్జూరు తహాశీల్దార్ భూమేశ్వర్ గారి వద్ద బైండోవర్ చేసినట్టు కాగజనగర్ ఎక్సైజ్ సి ఐ, వి, రవి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు బెజ్జూరు ఎస్ఐ కె.ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.

## పేదల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్

### మండల టిడిపి పార్టీ అధ్యక్షులు: చలుమూరి వెంకట్రావు



**విజయనగరం జిల్లా, మెంటాడ, జనవరి 18,** నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు.
తేదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవారు అభివృద్ధి చెందాలనె కాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్ల రక్తదానం ఉత్తమమైనదన్నారు.ఈ చిన్న సహాయం మరొకరి ప్రాణాలు కాపాడుతుందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 32 యూనిట్లు బ్లడ్ సేకరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక మండల టిడిపి పార్టీ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరంలో తొలిత టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం, సర్పంచ్ తాడ్డి తిరుపతి, శరకాన రామునాయుడు, గెద్ద కాశి, రెడ్డి సత్యనారాయణ, మండలంలో పలు గ్రామాలు నాయకులు రక్తదానం చేశారు. అనంతరం ఎన్వియన్ బ్లడ్ బ్యాంక్ సంస్థ తరఫున వచ్చిన ప్రతినిధులను సాలువతో సత్కరించి అభినందన పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, కొరిపిల్లి చిన్ననాయుడు రాయిపల్లి గౌరీ గొర్లె ముసలి నాయుడు ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, యాసరపు రామానాయుడు, పల్లె సింహాద్రి ,కొరిపిల్లి అప్పలరాజు, పడాల గంగులు, హరి ఈశ్వారావు, మాతృభూమి సేవా సంస్థ కార్యదర్శి గోపాల్ రావు, ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ త్రిసానిక దినేష్, మాళవిక ,భాస్కర్ రావు, టిడిపి కార్యకర్తలు అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాలి సంఘం నాయకులని సన్మానించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జనవరి 18, :**
కౌటల మండల కేంద్రం లో ఇటీవల జరిగిన మాలి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి గా ఎన్నికైన లెండుగురే శ్యంరావు తో పాటు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అదే వసంతరావు, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు షిండే వాసు,ప్రధాన కార్యదర్శి నికోడే గంగారాం లను శాలువాతో సన్మానించిన ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ మాలి కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని, మాలి సంఘానికి నిత్యం అండదండగా ఉంటూ మాలి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌటాల మండలం మాజీ ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, చింతల మానేపల్లి మండల మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్యా,టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్,కౌటాల మండల నాయకులు,మాలి సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# వేయి స్థంబాల, మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధి పై చర్చించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వరంగల్ :జనవరి 18,** మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయ ఛైర్మన్ రఘుచందర్ రావు కుడా కార్యాలయంలో చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగ కలిసి మెట్టు గుట్ట సీత రామచంద్ర స్వామి, రామలింగేశ్వర స్వామి,దొంతులమ్మ ఆలయ అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇవ్వాలని, శాశ్వత లైట్లు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లను నిర్మాణం చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, బతుకమ్మ కుంట సుందరీకరణ వంటి ప్రతిపాదిత అంశాలను ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వేయి స్థంబాల దేవాలయ అభివృద్ధి గురించి కలిసి వినతి పత్రాన్ని అందచేసిన ఆలయ ప్రధాన అర్చకులుగంగు ఉపేందర్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ మధుకర్ శనివారం కుడా కార్యాలయంలో ఛైర్మన్ , పీవోను కలిసి దేవాలయ అభివృద్ధి, పార్కింగ్ స్థల సేకరణ కోసం దేవాలయం చుట్టూ ఉన్న గృహాలను తొలగించి ఇంటి యాజమానులతో చర్చించి వారికి పరిహారం, మంచినీరు వసతి, ఆహ్లాదకరమైన గార్డెన్లు, మరుగు దొడ్లు, డ్రైనేజి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, అంతకుముందు హృదయ్ పథకంలో కళాకారుల కోసం ఏర్పాటు చేసిన మినీ గార్డెన్ వేదికను విస్తరించి రేకుల షెడ్ ఏర్పాటు చేసి,ఫంక్షన్స్ కోసం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యం కోసం దేవాలయ ప్రాంగణంలో వాటర్ టాంక్ ల ఏర్పాటు తదితర విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు సమకూర్చి అభివృద్ధి చేపడతామని, అలాగే ప్రసాద పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి ప్ాదించిన స్కీములో ఈ దేవాలయం చేర్చాలని, త్వరలోనే డిపి ఆర్ తయారు చేసి ఎంపీ కడియం కావ్యకి నివేదిక అందజేయాలని కూడా అధికారులను ఆదేశించారు.

# మెంటాడలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్




**విజయనగరం జిల్లా, మెంటాడ, జనవరి 18,** ఆంధ్ర పదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపిన నేపథ్యంలో మండలంలో శనివారం ఎంపీడీవో భానుమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ కార్యక్రమంలో కీలక భూమి పోషిస్తుందని సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం, దోమల నివారణకు చర్యలు చేపట్టడం, మురికి కాలువలు శుభ్రం చేయడం, చెత్త కుప్పలు తొలగింపు, తాగునీటి వసతులు, క్లోరినేషన్ , ఎన్ఆర్ఈజీఎస్ లో చెరువులను అభివృద్ధి చేయడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు తదితర పనులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈనెల 18 నుంచి ఫిబ్రవరి 12 వరకు మండలంలో అన్ని గ్రామాలలో సంబంధిత అధికారులు గ్రామస్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు స్వచ్ఛఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొంటారని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి గ్రామ శివారు సంతోట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఈ ఓ పి ఆర్ డి విమల కుమారి, ఏపీఎం సత్యనారాయణ, ఎంఈఓ వర్మ,పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, మండల కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి



**గుర్రంపోడు : జనవరి18, :**శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఈమధ్య కాలంలో నూతనంగా ఓపెనింగ్ చేసిన ఎలక్ట్రిక్ షోరూమ్ ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగించి తద్వారా పర్యావరణాన్ని కాపాడుతూ మీయొక్క డబ్బులను కూడా అదా చేసుకోవాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. యువత పెడదారి పట్ట కుండా స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని సూచన ప్రాయంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో షోరూం యజమాని వనమాల మహేందర్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరావు, నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రావి శ్రీనివాస్ ఇంటి ముందు నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



**"కాగజ్నగర్: జనవరి 18, :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గ ఇన్ఛార్జ్ రావి శ్రీనివాస్ ఇంటి ముందు నిరాసన తెలిపిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.అనంతరం వాళ్లు మాట్లాడుతూ! ఏళ్ళ తరబడి జెండాలు మోస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేసి,కేసులు భరిస్తున్న మాకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచినప్పటికీ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ప్రత్య క్షంగా ఇతర పార్టీలకు పని చేసిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అధి కార పార్టీలో ఉండి మమ్మ ల్ని వేధించిన వారిని ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తరువాత తిరిగి వారే పెత్తనము చెలాయిస్తూ మమ్మల్ని వేధిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఎమ్మెల్సీ దండే విట్టల్ వర్గానికి చెందిన నాయకు లు అంటూ పోలీస్ స్టేషన్ లో పెత్తనం చలాయిస్తూ సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని, నిరసన తెలిపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిర్పుర్(టి) నియోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్ ఇంటి ముందు ధర్నాకు దిగారు. వెంటనే స్పందించి వారు అధిష్టానం వద్దకు మీ ప్రతి సమస్యను తీసుకువెళ్తానని తెలియజేశారు. నేనున్నానని హామీ ఇస్తూ,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లి మీకు త్వరలో న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నాను విర మిం చుకున్నారు.మీ యొక్క సమస్యలు పరిష్కారం కానీ ఎడల ఎంతటి పోరాటానికైనా సిద్ధం అంటూ కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ (టి) నియోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్ర మంలో సిర్పూర్(టి)నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న చలో ఉట్నూర్,చలో ఆదివాసీ..మహా ధర్నా జయప్రదం చేయండి

**పోస్టర్ల ఆవిష్కరణ,ఆదివాసీ సంక్షేమ పరిషత్ పిలుపు**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా :జనవరి 18 :**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గాదిగూడ మండల కేంద్రంలోగల లోకారి గ్రామంలోఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు పోస్టర్లను ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా సభకు విజేయవంతం చేయండి. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఇంకా ఆదివాసీల యొక్క బ్రతులు మారడం లేదు ఎన్నో ప్రభుత్వాలు మారిన ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆదివాసీల కోసం ఏమి చెయ్యడం లేదు, అమాయక ఆదివాసీ ప్రజలకు కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుతున్నారు.తప్ప ఆదివాసీల యొక్క సమస్యలు ఏ ప్రభుత్వం పట్టించడం లేదు.5,6 సెడ్యూల్ లో ఉన్న ఆదివాసీల యొక్క అభివృద్ధి కొరకు 1/70 పెస చట్టం జీ.ఓ.నెం 3 ను పాటిస్టాంగ అమలు చెయ్యక ఆదివాసీలకు పూర్తి నష్టం జరుతుంది కావున ఆదివాసీలకు 5,6 సెడ్యూల్ ఏరియాలో ఏవైతే చట్టాలు ఉన్నాయో వాటిని పకడ్బందీగా అమలు చేయాలని ఉట్నూర్ ఐ.టీ.డీ.ఏ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుంది.కావున 20 తేదీన చేపట్టిన మహాదర్నాకు ఆదివాసీ 9 తెగల ప్రజలు మరియు రాయి సెంటర్ వ్యవస్థ మరియు ఆదివాసీ అన్ని సంఘాల నాయకులు 9 తెగల కుల సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో వచ్చి ధర్నా సభకు విజేయవంతం కోరుచున్నాముఈ కార్యక్రమంలో....ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ ఎ వి ఎస్ పి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావ్ఎ టి ఎ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంర భాజిరావ్ ఝరీ రాయిసెంటర్ సర్మెడి మండడి దౌలత్ రావ్ గ్రామ పటేల్ ఉమ్మడి మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన గుగులోతు వెంకటేశ్వర్ల ను సన్మానించిన గిరిజన నాయకులు



**అనంతగిరి:జనవరి 18,**
: అనంతగిరి పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న గుగులోతు వెంకటేశ్వర్లు ఎస్సైగా పదోన్నతి పొందిన సందర్భంగా గిరిజన నాయకులు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఖానాపురం మాజీ ఎంపీటీసీ బానోతు ప్రసాద్ మాటాడుతూ గిరిజన బిడ్డగా మధ్యతరగతి కుటుంబంలో పుట్టి కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్ఐగా పదోన్నతి పొందడం గిరిజన జాతికే గర్వకారణమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మాలోతు వెంకట్ రామ్,ధరావతు రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికీ విజ్ఞప్తి



**సూర్యాపేట జిల్లా, అనంతగిరి : జనవరి 18** గత ప్రభుత్వంలో అనగా 2014 నుండి 2017 వరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 19 లక్షల రేషన్ కార్డులను వివిధ కారణాలచే రద్దు చేయబడినవి.ఇట్టి విషయముపై వినియోగదారులైన కొంతమంది సుప్రీంకోర్టులో" స్పెషల్ లీవ్ పిటిషన్" నెం. 12926/2021 ద్వారా రద్దు చేయబడిన రేషన్ కార్డులను పునరుద్ధరణ కొరకు దాఖలు చేయబడినది.ఇట్టి పిటిషన్ పై ది.2022 ఏప్రిల్ 28 మద్యంతరంగా ఇట్టి రద్దు చేయబడిన రేషన్ కార్డులలో అర్హత ఉన్న వాటిని పునరుద్ధరించగలరని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. కానీ అప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వము ఈ ఆదేశాల ప్రకారము రద్దు చేయబడిన రేషన్ కార్డు దారులకు నోటీసులు ద్వారా వారి అర్హతకు సంబంధించిన వివరములను తీసుకొని ఈరోజు వరకు అర్హత ఉన్న వాటిని పునరుద్ధరించటం జరగలేదు.నేను ఇట్టి విషయముపై తేది. 2024 జూలై 01 న కేంద్ర ప్రభుత్వ ఆహార పంపిణీ శాఖ మంత్రికి గ్రీవెన్స్ పిటిషన్ పి ఎమ్ ఓ పి జి/ఈ 2024/0105633 ద్వారా సుప్రీంకోర్టు ఆదేశాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేయలేదు అని తెలిపియున్నాను.ఇట్టి గ్రీవెన్స్ పిటిషన్ పరిశీలించమని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగినది.ఇట్టి విషయంపై నాకు సీసీఎ స్ .రిఫరెన్స్ .నెం ఐటీ /1950/2024 (09/07/2024) లెటర్ ద్వారా ప్రస్తుతము ఈ విషయము సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ పెండింగులో ఉన్నందున ఫైనల్ ఉత్తర్వులు వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కానీ నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఏమిటంటే ఇట్టి స్పెషల్ పిటిషన్ లో భాగంగా ది.2022 ఏప్రిల్ 28 న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం అర్హత ఉన్న రేషన్ కార్డు లను పునరుద్ధరించగలరని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను కావున నాయొక్క అర్జీని పరిశీలించగలరని మనవి. ఇట్లు శ్రీ వంగవీటి శ్రీనివాసరావు బీజేపీ సెల్ 9848993492

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెనూర్ లో తాజా మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ,ఆధ్వర్యంలో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**మద్నూర్: జనవరి 18** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్ గురించి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:-సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజలకు ఆరోగ్యపరంగా ఆసరాగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అశోక్ పటేల్, కర్రే వార్ రాములు, ఆ గ్రామ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి జన్మదిన వేడుకలు

**హనుమకొండ : జనవరి 18,** హనుమకొండలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ యాకుబి చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ వాక్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించిన అటవీ శాఖ అధికారులు

## వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పక్షి ప్రేమిక పర్యా టకులు

**“సిర్పూర్ టౌన్: జనవరి 18, :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ డివిజన్ సిర్పూర్(టి) రేంజ్ పరిధి చింతకుంట్ల సెక్షన్ లో బర్డ్ వాక్ ఫెస్టివల్ ను అటవీ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పక్షి ప్రేమిక పర్యాటకులు పాల్గొని వివిధ రకాల దేశీ, విదేశీ పక్షులను తమ కెమె రాల్లో బంధించారు.సిర్పూర్ రేంజ్ పరిధిలో చింతకుంట సెక్షన్ లోని వివిధ కుంటలు హీరాపూర్ వాగు,జీడివాగు తదితర ప్రాంతాల్లో పక్షి ప్రే మికులు పర్యటించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డివో సు శాంత్ బోబడే,ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్,సెక్షన్ ఆఫీసర్లు మోహన్ రావు, ప్రసాద్ రావు,బీట్ ఆఫీసర్ మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ సాయుధ దళాల వెటరన్స్ డే

**విశాకపట్టణం,జనవరి18:** 9వ సాయుధ దళాల వెటరన్స్ డే సందర్భంగా తూర్పు నావికాదళ కమాండ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెరేడ్ నిర్వహించారు. బీచ్ రోడ్ లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద నుండి కోస్టల్ బ్యాటరీ వరకు తొలి వెటరన్స్ డే పెరేడ్ జరిగింది. ఈ పెరేడ్ ను తూర్పు నావికాదళ కమాండ్ ఎ÷-లాగ్ ఆఫీసర్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్, నేవీ ఫౌండేషన్ అధ్యక్షుడు వైస్ అడ్మిరల్ వీకే నంబళ్ల (రిటైర్డ్), వెటరన్ సెయిలర్స్ ఫోరం గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ , నేవీ మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ (రిటైర్డ్) డాక్టర్ పి.చంద్ర శేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. పెరేడ్ అనంతరం వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ మాట్లాడుతూ తూర్పు నావికాదళం చేపట్టిన పెరేడ్ భారత దేశ వీరుల వారసత్వాన్ని గౌరవించడంతోపాటు సాయుధ దళాల్లో పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సభ్యుల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను పరిరక్షించడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారిని మరొకసారి గౌరవించుకోవటానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు. భారత నేవీ తరుపున వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇటీవల భారత నేవీలో వస్తున్న ఆధునిక విధానాల పట్ల అవగాహనతో పాటు సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్రివిధ దళాలకు సంబంధించిన హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# దుండగుడు దొంగతనం చేయలేదు

**ముంబై, జనవరి 18 :** సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది. బాంద్రా అపార్ట్‌మెంట్‌లో జరిగిన అటాక్ గురించి పోలీసులకు ఆమె తెలియజేసింది. సైఫ్‌తో ఘర్షణ జరిగిన సమయంలో ఆ వ్యక్తి చాలా దూకుడుగా వ్యవహరించినట్లు చెప్పింది. పదేపదే సైఫ్‌పై అటాక్ చేయడాన్ని చూశానని కరీనా తెలిపింది. సైఫ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకే ప్రియార్టీ ఇచ్చినట్లు పేర్కొన్నది. దాడి తర్వాత దుండగుడు పారిపోయాడని, విలువైన వస్తువుల్ని ఏమీ తీసుకెళ్లలేదని కరీనా తెలిపింది. పిల్లలు తైమూర్, జెహంగిర్‌ను రక్షించే ఉద్దేశంతో ఖాన్ ప్రతిదాడి చేసినట్లు ఆమె చెప్పింది. జెహంగిర్ వద్దకు దుండుగడు చేరుకోలేకపోయాడని, ఆ టైంలో ఖాన్‌పై పలుమార్లు అతను అటాక్ చేసినట్లు ఆమె తెలిపింది. దాడి తర్వాత చాలా ఆందోళనకు గురయ్యానని, అందుకే సోదరి కరిశ్మా తనను ఆమె ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపింది.

# సామాజిక మాధ్యమాల్లో పాకిస్తాన్‌కు అనుకూల పోస్టు

**లక్నో, జనవరి 18:** సామాజిక మాధ్యమాల్లో పాకిస్థాన్ అనుకూల నినాదాలు పోస్టు చేసిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. యూపీలోని బరేలీలో ఉన్న నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పాకిస్థాన్ జిందాబాద్ అని రాసి పోస్టు చేశాడు. అదికాస్తా వివాదానికి దారితీసింది. తమ మనోభావాలు దెబ్బతీసేలా పోస్టు చేశాడంతూ వినియోగదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# 13 కిలోమీటర్లు...13 నిమిషాలు

**హైదరాబాద్, జనవరి 18 :** గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు.

# రోడ్డు ప్రయాణాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ద్వారా సూచనలు తెలిపిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి



**నర్సంపేట: 18 జనవరి** :వరంగల్ జిల్లా,నర్సంపేట మండలంలోని స్థానిక జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం చెన్నారావుపేట పోలీస్ బృందం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ:రోడ్డుపై సురక్షితంగా ప్రయాణించాలని విద్యార్థులకు సూచించారు.అందులో భాగంగా విద్యార్థులు ప్రయాణించే సమయంలో జీబ్రా క్రాస్‌కి చేరుకొని రోడ్డు దాటాలని, ఎక్కడి నుండి వస్తున్న దారిలో సరైన దిశలో మాత్రమే జాగ్రత్తగా రోడ్డు దాటాలని, స్కూటర్ లేదా బైక్ ప్రయాణం చేస్తే హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వినియోగం వల్ల గాయాలను నివారించవచ్చు మరి ప్రాణాలను కాపాడుకోవచ్చని, ట్రాఫిక్ లైట్స్, రోడ్డు సంకేతాలు, మరియు సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని, వేగవంతమైన డ్రైవింగ్, ఒత్తిడి ఉన్న చోట తొందరగా వెళ్లడం ప్రమాదకరమైందని, ప్రాపర్ బ్రేకింగ్ డిస్టెన్స్ కలిగి, సడలించి డ్రైవ్ చేయాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం సరైంది కాదని తద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.కళాశాల యాజమాన్యం శ్రీచంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ: తల్లిదండ్రులు నమ్మకంతో ఇంత దూరం ప్రయాణాలు చేపించి చదువుపిస్తున్నారని, కావున రోడ్డు ప్రయాణాలు సురక్షితంగా చేసి విద్యార్థులు ఇంటికి సురక్షితంగా వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఓ ఎస్ డి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీ.జానకీ, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ హమీద్ పాషా, ఫిజికల్ డైరెక్టర్ వెంగల్ రావు, అధ్యాపక బృందం, పోలీస్ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## -వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు

**చెన్నారావుపేట:18 జనవరి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నెరలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవెలి రాజు, నర్సంపేట కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదర్, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్.డి.ఏం.హవేలీ రాజు మాట్లాడుతు:ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత, బ్యాంక్ లో ఖాతా తీసుకోవడం మన హక్కు సంపాదించుకున్న డబ్బులను సురక్షితంగ పొదుపు చేసుకోవడం ద్వార ఆర్థికంగ అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాల ఆదాయ మార్గాలు ఉన్నాయని, తస్మత్ జాగ్రత్త ప్రజలారా ముఖ్యంగ ప్రస్థుత నేటి సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారు. చాలా తెలివిగ అమాయకులను, యువకులను, విద్యార్థులతో పాటు మేదావులను సైతం బురిడికొట్టించి సులభంగా తమ ఖాతాల నుండి డబ్బును ఖాళీ చేస్తున్నారని, మీకు ఏ బ్యాంక్ నుండైన ఎలాంటి కాల్స్ రావు అలా వచ్చిన ఎలాంటి ఓ.టి.పి. నెంబర్ అడగరు అది కేవలం సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తుంచుకోవాలని తెలిపారు.లోన్ ఆప్ లంటు ఈ మధ్య కాలంలో స్మార్ట్ ఫోన్ ఉన్నవారికి పదే, పదె తారస పడుతున్నాయి అలాంటి ఆప్ లను ఎప్పుడు నమ్మకూడదు కాబట్టి అందరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు సైబర్ నెరల పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలి.యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డనేటర్ భాస్కర చారి మాట్లాడుతు:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి.ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.నర్సంపేట బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదర్ మరియు మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య మాట్లాడుతు: సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు బ్యాంకు సంబంధిత ఓ.టీ.పీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీలత, అనిత, శ్రీలత, అశోక్, సురేష్, కార్యదర్శి రాజు సభ్యులు ఉపేందర్, కుమారస్వామి, మల్లన్న.

# ఘనంగాస్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కి నివాళలు

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కన్వినర్ గుల్లపల్లి ఆనంద్



**కాగజ్ నగర్ :జనవరి 18** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు లోని కాగజ్ నగర్ పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ చౌక్ లో ఎన్టీఆర్ విగ్రహానికి ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్ గుల్లపల్లి ఆనంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహా నేత పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి, అదేవిధంగా మహిళలకు సమాన హక్కును కల్పించిన మహానీయుడు ఎన్టీఆర్.ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలు ఎ నలేనివని, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేద ప్రజల కోసం అహర్నిశలు సేవలను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహా నేత ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ మధుకర్, చల్లూరి శంకర్, వై.శ్రీనివాస్ సురేందర్ సమ్మగౌడ్ తహేర్, సత్యం,శ్రీను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపై ఎగ్ పులావ్.. భక్తుల ఆగ్రహం



**తిరుమల:**తిరుమలలో అపచారం జరిగింది. శ్రీవారి దర్శనానికి వచ్చిన కొంతమంది భక్తులు ఏకంగా కొండపైకి పెద్ద గిన్నె నిండుగా ఎగ్ పులావ్ తీసుకొని వచ్చారు. రాంభగీచ బస్టాండ్ సమీపంలో వారు గుడ్లు తినడం చూసిన ఇతర భక్తులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయం అందరికీ తెలిసింది. దీనిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు ఓ డబ్బా నిండా కోడి గుడ్లు, పులావ్ తీసుకుని తిరుపతికి వచ్చారు. అలిపిరి నుంచి తిరుమల కొండపైకి చేరుకున్నారు. ఈ మొత్తం ప్రక్రియలో సెక్యూరిటీ తనిఖీని దాటుకుని వాళ్లు ఎగ్ పులావ్‌ను రాంభగీచ బస్టాండ్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ఓ పక్కన కూర్చొని కోడిగుడ్లు, పులావ్ తింటుండటం గమనించిన ఇతర భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భక్తుల ఫిర్యాదుతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు చేశారు.

# వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్ టీవీఎస్ జూపిటర్




**హైదరాబాద్:** పెట్రోల్‌తో నడిచే టూ వీలర్లను తయారు చేసిన ఆటోమొబైల్ సంస్థలు ఇప్పుడు సీఎన్జీ వినియోగ వాహనాల తయారీ వైపు మళ్లుతున్నారు. ఇప్పటికే బజాజ్ ఆటో.. ప్రపంచంలోనే తొలి బజాజ్ సీఎన్జీ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించింది. అదే బాటలో ప్రయాణిస్తున్న టీవీఎస్ మోటార్స్.. వరల్డ్ ఫస్ట్ సీఎన్‌జీ స్కూటర్‌ను శనివారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో ప్రదర్శించింది. టీవీఎస్ తన జూపిటర్ స్కూటర్ కాన్సెప్ట్ మోడల్‌ను ప్రదర్శించింది. త్వరలో ఇది కస్టమర్లకు చేరువ కానున్నది.బజాజ్ ఫ్రీడం 125సీఎన్జీ మోటార్ సైకిల్ మాదిరిగానే టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ పని చేస్తుంది. 125సీసీ పెట్రోల్ మోడల్ స్కూటర్ తరహాలోనే సీఎన్జీ స్కూటర్ డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో 1.4 కిలోల సీఎన్జీ ట్యాంకుతోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంకు కూడా ఉంటుంది. ఒక కిలో సీఎన్జీతో టీవీఎస్ జూపిటర్ స్కూటర్ 84 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఒక్కసారి ట్యాంక్ నింపితే 226 కి.మీ దూరం వరకూ ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ ఇంజిన్ గరిష్టంగా 5.3 బీహెచ్‌పీ పవర్, 9.4 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది.ప్రస్తుతం టీవీఎస్ జూపిటర్ రూ.88,174 (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.99,015 (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. ఈ పరిస్థితుల్లో సీఎన్జీ టీవీఎస్ స్కూటర్ ధర రూ. 90,000 నుంచి రూ. 99,000 (ఎక్స్ షోరూమ్) ఉంటుందని భావిస్తున్నారు. ఫోన్ చార్జింగ్ కోసం యూఎస్బీ చార్జింగ్ పోర్ట్, స్టాండ్ కటాఫ్ సేఫ్టీ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ సపోర్ట్ తదితర ఫీచర్లు ఉంటాయి. టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ ఎకనమికల్, ఎకో ఫ్రెండ్లీ నిలుస్తుంది.

# బాంబులు విసిరి, కాల్పులు జరిపి గ్యాంగ్ లీడర్ బర్త్‌డే సెలబ్రేషన్.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** గ్యాంగ్ లీడర్ బర్త్ డేను అతడి గ్యాంగ్ సభ్యులు వినూత్నంగా జరిపారు. బిజీ మార్కెట్‌లో బాంబులు విసిరారు. కాల్పులు జరిపి భయాందోళన సృష్టించారు. దర్యాప్తు జరిపిన పోలీసులు ఆ గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేశారు. ఆ మార్కెట్ ప్రాంతంలో వారిని ఊరేగించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక గ్యాంగ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు తమ లీడర్ పుట్టిన రోజును వినూత్నంగా జరుపుకున్నారు. జనవరి 15న కాన్పూర్‌లోని లాల్ బంగ్లా ప్రాంతంలో ఉన్న రద్దీ మార్కెట్ వద్ద అలజడి సృష్టించారు. అక్కడ బాంబులు విసరడంతోపాటు కాల్పులు జరిపారు. దీంతో వ్యాపారులు భయాందోళన చెందారు.కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు జరిపారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అక్కడ బాంబులు విసిరి కాల్పులు జరిపిన నిందితులను గుర్తించారు. గ్యాంగ్ సభ్యులైన 18 ఏళ్ల సాహిల్, 27 ఏళ్ల దేబు కుమార్ వాల్మీకి, 23 ఏళ్ల రజ్జుల్లాను అరెస్ట్ చేశారు. వారిని ఆ మార్కెట్ వద్దకు పోలీసులు తీసుకెళ్లారు. అక్కడి వ్యాపారులు చూస్తుండగా నిందితులను ఊరేగించారు.మరోవైపు సమాజంలో శాంతికి ఎలాంటి భంగం కలుగకుండా చూస్తామని పోలీస్ అధికారి తెలిపారు. మార్కెట్‌లోని వ్యాపారుల్లో ధైర్యం నింపేందుకే నిందితులను అక్కడ ఊరేగించినట్లు చెప్పారు. అరెస్టైన నిందితుల సహచరులపై నిఘా ఉంచామన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

## 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వీరబత్తిని దశరథం



**కోరుట్ల , జనవరి 18:**అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తొమ్మిదవ వార్డ్ ఇంచార్జ్ వీరభక్తి దశరథం పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణా రావు ఆదేశాల మేరకు చేపట్టిన నూతన రేషన్ కార్డుల సర్వే శుక్రవారం చేపట్టారు, తదనంతరం వీరబత్తిని దశరథం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా, ప్రజలను మభ్య పెట్టడమే కాకుండా, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు.

## వార్త తరంగాలు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**చుంచుపల్లి మండలం ఎమ్మార్వో కార్యాలయంలో వార్త తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వార్తా తరంగాలు 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన చుంచుపల్లి ఎమ్మార్వో కృష్ణ. ఈ సందర్భంగా వార్త తరంగాలు జాతీయ దినపత్రిక 25 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్త తరంగాలు 25 ఇయర్స్ సిల్వర్ జూబ్లీ మెమొండో అందజేసిన వార్తా తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాప్ రిపోర్టర్ రత్నకుమార్. ఈ సందర్భంగా ఎమ్మార్వో కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్త తరంగాలు జాతీయ దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న గుండాల ఎంపిటిసి పురుషోత్తపట్నం సర్పంచ్

### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాష్ ప్రోగ్రాం కు స్థానిక ప్రజాప్ర తినిధులైన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మరియు పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ కలిసి ముందుగా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేసి అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుంచి గోళ్ళగట్ట రోడ్ లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను దగ్గరగా పోగు చేసి చెత్త ను కాల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యక్తికి కూడా పరిశుభ్రత మరియు పరిసరాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా దానిలో భాగంగా,వ్యక్తిగత పరిశుభ్రత- ఒకరి ఆరోగ్యానికే భద్రత, పరిసరాల పరిశుభ్రత- ప్రజలందరికీ భద్రత, చెత్త నుండి సంపద - చేద్దాం రండి ముందర! చీపురు పట్టు చెత్తను నెట్టు అదే ప్రగతికి తొలి మెట్టు! పర్యావరణాన్ని పరిరక్షించండి భావితరాలను సంరక్షించండి! మనలో మార్పు తెచ్చుకుందాం మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నడిపిద్దాం!అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి పూసం నాగేశ్వరరావు, సచివాలయం స్టాప్, హెల్త్ మరియు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అంద చేసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 18:** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన ఎన్ లక్ష్మి అనారోగ్యానికి గురవాగా ప్రభుత్వం (సీఎం అర్ ఎఫ్) ముఖ్యమంత్రి సహాయని ద్వారా వైద్య చికిత్స కోసం లక్షయాభై వేల రూపాయలుప్రభుత్వవిప్ అది శ్రీనివాస్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు విన్నపం మేరకుఎల్ ఓ సి మంజూరు కాగా ఈ ఎల్ఓసి పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజుకోరుట్ల పట్టణం లోని కృష్ణరావు స్వగృహం జువ్వాడి భవన్ లొ బాధిత కుటుంబీకుల కు అందచేశారు ఈ కార్యక్రమంలోసుద్దు అమృత సురేందర్ నల్ల బాపు రెడ్డి నల్ల శ్రీనివాస్ నేమురిభూమయ్య తదితరులు ఉన్నారు

## కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం




**హుజూరాబాద్, జనవరి 18:**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక -శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీ ఫోటోకి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తే భయపడబోమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజా పక్షాన పోరాడుతూనే ఉంటామని వారు అన్నారు. ఆరు గ్యారెంటీలు ఆటకెక్కినై, రైతు రుణమాఫీ 50% కూడా పూర్తి కాలేదని అన్నారు. రైతు భరోసా పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుల కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యంరాజు, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, మక్కపల్లి కుమార్, కేసిరెడ్డి లావణ్య, మారపెల్లి సుశీల, సీనియర్ నాయకులు వర్తినేని రవీందర్ రావు, ములుగు పూర్ణచందర్, కొండ్ర నరేష్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**కొత్తగూడెం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగ ంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అద నపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శని వారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్



ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

కొత్త రేషన్ కార్డు మంజూరు లో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## మహిళ అధ్యక్షురాలిగా వంగర రమాదేవి నియమితులయ్యారు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా వంగర రమాదేవి నియమితులయ్యారు విద్యానగర్ కాలనీ లోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముత్యాల హనుమంతురావు నియమక పత్రం అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అడ్వకేట్ మల్లెల ఉషారాణి తోటదేవి ప్రసన్న పెద్ద ఎత్తున మహిళలు మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలో పడిన రీసెర్చ్ పేలోడ్ బెలూన్.. భయాందోళన చెందిన జనం



**బెంగళూరు:** సైంటిఫిక్ రీసెర్చ్ పేలోడ్ ఉన్న పెద్ద బెలూన్ ఒక గ్రామంలో పడింది. దీనిని చూసి అక్కడి జనం భయాందోళన చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన పరికరం ఉన్న పెద్ద బెలూన్ ఆకాశం నుంచి దిగి జల్సంగి గ్రామంలో శనివారం పడింది. దీనిని చూసి గ్రామస్తులు భయాందోళన చెందారు. ఆ పరికరానికి చెందిన రెడ్ లైట్ వెలుగుతుండటం చూసి వారు మరింత ఆందోళనకు గురయ్యారు. దీని గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, రీసెర్చ్ బెలూన్ పడిన ప్రాంతానికి పోలీసులు చేరుకున్నారు. గుమిగూడిన జనాన్ని దూరంగా వెళ్లాలని సూచించారు. ఉపగ్రహ పేలోడ్ ఉన్న ఆ బెలూన్ హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టీఐఎఫ్ఆర్)కు చెందినదిగా గుర్తించారు. ఆ రీసెర్చ్ బెలూన్ గురించి కన్నడలో రాసి ఉన్న నోట్‌ను కూడా ఆ పరికరం వద్ద ఉండటాన్ని గమనించారు. మరోవైపు గ్రామంలో పడిన రీసెర్చ్ బెలూన్‌కు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శగా నిలుపుతా

**విమానాశ్రయం, కార్పొరేషన్ కల సాకారం కాబోతోంది**

**క్రీడాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నాం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**కొత్తగూడెం కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని, అవధులు లేని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించి కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా నిలుపుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘటించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో పరిధిలోని ప్రగతి మైదానంలో రూ.20లక్షలు, అదేవిధంగా రూ.25లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రం గా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు ధీటు గా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రేత్యేక ధ్రుష్టి సారించానని తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలని తావుండ బోదని, సమస్యలులేని ప్రతి వార్డు, ప్రతి పంచాయతిగా తెర్చిదిద్దే వరకు విశ్రమించబోనను స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన క్రీడారగంపై దృష్టిసారించానని, అందుబాటులో ఉన్న క్రీడామైదానాలను, ఓపెన్ జిమ్ములను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతోపాటు పంచాయతి కేంద్రాల్లో క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి క్రీడలను, క్రీడాకారులని ప్రోత్సహిస్తానని తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటులో వుండే విధంగాని కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం, హరిత హొటల్, అభివృద్ధికి బాటలువేసే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తన కల అని వీటిని సాకారం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**సి హెచ్ రామ్ చరణ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో స్థానిక జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో 4వ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివందనలతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)సి హెచ్ రామ్ చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు 9573375531.

# యంగ్ ఇండియా కే బోల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**దేశవ్యాప్తంగా యువతి యువతను మేలుకొల్పి, పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలనూ తయారు చేయడమే యంగ్ ఇండియా కే బోల్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తో కలసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ - 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటంలో చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ - 5ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో యువత ముందు వరుసలో ఉండాలనే మంచి



ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, యంగ్ ఇండియా కే బోల్ ఎన్ రోల్మెంట్ కార్యక్రమం ఈ నెల 30 వరకు పొడిగించారని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే యువతి యువకులు గూగుల్ లో లింక్ అందుబాటులో ఉందని, అందులో వివరాలను పొందుపరిచే భాగస్వాములు కావచ్చు న్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, చైతన్య, రవి, గుండాల మండల ప్రెసిడెంట్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్, పవన్, సుజాతనగర్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ శివ, ఇల్లందు ఏఎంసి చైర్మన్, గుండాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 :**తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను కొత్వాలపరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని కొత్వాల అన్నారు. ఈ నెల 21 వ తేదీనుండి



ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని కొత్వాల అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని కొత్వాల కోరారు.

ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి వివేక్, మండల అభివృద్ధి అధికారి కె విజయభాస్కర్ రెడ్డి, ఏపియం యన్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సిసి జి పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని తినండి.. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది

**హైదరాబాద్:** మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాల విషయానికి వస్తే ప్రోటీన్లు కూడా ముఖ్యమైనవే. ఇవి మన శరీరానికి శక్తిని అందించడంతోపాటు కణాల మరవ మ్మత్తులకు ఉపయోగపడతాయి. కనుక ఉదయం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని పోషకాహార నిపుణులు సైతం చెబుతుంటారు. ప్రోటీన్లు అనగానే మనకు నాన్ వెజ్ వంటకాలే గుర్తుకు వస్తాయి. అయితే ఇవే కాదు, ఇంకా అనేక ఆహారాల ద్వారా మనం ప్రోటీన్లను పొందవచ్చు. ఇక నాన్‌వెజ్ తిననివారు కూడా పలు శాకాహారాల ద్వారా ప్రోటీన్లను పొందవచ్చు. ప్రోటీన్లు ఉదయమే అందేలా చూసుకుంటే దాంతో రోజంతా శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. ప్రోటీన్లు మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి.స్మూతీలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. బ్రాండ్‌ను బట్టి యావరేజ్‌గా 100 గ్రాముల ప్రోటీన్ పౌడర్‌ను స్మూతీ ద్వారా తీసుకుంటే సుమారుగా 70 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఉదయం స్మూతీ తాగాలని అనుకునేవారు అందులో ప్రోటీన్ పౌడర్‌తోపాటు పండ్లు, పాలకూర, పాలు వంటి ఆహారాలను చేర్చుకుంటే మంచిది. దీంతో ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే క్వినోవాను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ప్రోటీన్లు సమృద్ధిగానే లభిస్తాయి. సుమారుగా 100 గ్రాముల క్వినోవాను తింటే 8 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే క్వినోవా ద్వారా ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. అధిక బరువు తగ్గేందుకు క్వినోఎంతగానో సహాయపడుతుంది.బాదంపప్పు..బాదంపప్పులో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు ప్రోటీన్లు కూడా సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల బాదం పప్పు ద్వారా సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. బాదంపప్పులను



రాత్రిపూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి తింటే మంచిది. వీటిని స్మూతీల్లో కూడా కలిపి తీసుకోవచ్చు. అదేవిధంగా ప్రోటీన్ల కోసం పీనట్ బటర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. దీన్ని సలాడ్స్‌పై చల్లి తినవచ్చు. 100 గ్రాముల పీనట్ బటర్‌లో సుమారుగా 25 గ్రాముల మేర ప్రోటీన్లు ఉంటాయి. అలాగే చియా విత్తనాలను తీసుకుంటున్నా కూడా ప్రోటీన్లు సమృద్ధిగానే లభిస్తాయి. 100 గ్రాముల చియా విత్తనాల ద్వారా సుమారుగా 17 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఈ విత్తనాల ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా లభిస్తాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి.పనీర్..పనీర్ అంటే చాలా మందికి ఇష్టమే. దీన్ని తరచూ వంటల్లో వేస్తుంటారు. పలు బిర్యానీ వంటకాలు లేదా మసాలా వంటకాల్లో పనీర్‌ను వేస్తుంటారు. వాస్తవానికి పనీర్‌ను తరచూ తీసుకోవాలి. ఇందులో ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. 100 గ్రాముల పనీర్‌ను తింటే 18 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. పనీర్ ద్వారా మనకు క్యాల్షియం కూడా సమృద్ధిగానే లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ ఒక కోడిగుడ్డును తినడం ద్వారా కూడా ప్రోటీన్లు లబిస్తాయి. 100 గ్రాముల గుడ్లను తింటే సుమారుగా 13 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల ప్రోటీన్లు లభిస్తాయి.

# లగ్జరీ ఇండ్లకు ఫుల్ గిరాకీ.. భారీగా తగ్గిన చౌక ఇండ్ల సేల్స్ ..

**హైదరాబాద్:** కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకోవడానికి ప్రయత్నించారు. సాధ్యమైనంత వరకూ స్పేసియస్‌గా ఉండే ఇండ్లను సొంతం చేసుకోవడానికి మొగ్గు చూపారు. క్రమంగా విశాలమైన ఇండ్ల నుంచి లగ్జరీ ఇండ్ల కొనుగోలు వైపు కస్టమర్లు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా తక్కువ ధరకే లభించే అపార్ట్‌మెంట్లను కొనుగోలు చేసే వారు తగ్గిపోతున్నారు. 2024లో రూ.50 లక్షల్లోపు ధర గల అపార్ట్‌మెంట్ల విక్రయాలు 14శాతం తగ్గి 38,626 యూనిట్లకు పరిమితం అయ్యాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లోనూ 'చౌక ధర ఇండ్ల వెంచర్లు'తగ్గిపోయాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ఇండియా పేర్కొంది.అదే సమయంలో 2024లో ఏడు ప్రధాన నగరాల పరిధిలో అపార్టుమెంట్ల విక్రయాలు సుస్థిర వృద్ధి సాధించాయి. ముంబై (ముంబై సిటీ, ముంబై సబర్బన్, ఠాణే సిటీ, నవీ ముంబై), ఢిల్లీ-ఎన్సీఆర్ (ఢిల్లీ, గురుగ్రామ్, నొయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్, సోహ్నా), బెంగళూరు, పుణె, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల పరిధిలో 2023తో పోలిస్తే గతేడాది అపార్ట్‌మెంట్ల విక్రయాలు 11 శాతం పెరిగాయి. 2024లో రికార్డు స్థాయిలో 3,02,867 (2023లో 2,71,818 అపార్ట్‌మెంట్లు) అపార్ట్‌మెంట్ల విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది అమ్ముడైన



ఇండ్లలో అపార్ట్‌మెంట్లు, రో హౌసెస్, విల్లాలు ఉన్నాయని జేఎల్ఎల్ ఇండియా తెలిపింది.రూ.50 లక్షల్లోపు ధర గల ఇండ్ల విక్రయాలు 45,160 (2023) నుంచి 38,626 యూనిట్లకు పరిమితం అయ్యాయి. రూ.కోటి ధర గల ఇండ్ల విక్రయాలు 2023లో 1,02,685 యూనిట్లు ఉంటే, 2024 లో 1,02,886 యూనిట్లు అమ్ముడయ్యాయి. రూ.కోటి నుంచి రూ.3 కోట్ల లోపు విలువ గల ఇండ్లకు డిమాండ్ పెరిగింది. 2023తో పోలిస్తే 2024లో రూ.కోటి-రూ.3 కోట్ల విలువ గల ఇండ్ల విక్రయాలు 18 శాతం పెరిగి 1,01,451 యూనిట్ల నుంచి 1,19,990 యూనిట్లకు పెరిగాయి.రూ.3-5 కోట్ల మధ్య విలువ గల ఇండ్ల విక్రయాలు 86 శాతం వృద్ధి చెందాయి. 2023లో 13,881 ఇండ్లు అమ్ముడైతే 2024లో 25,833 యూనిట్ల ఇండ్లు విక్రయించారు. ఇక రూ.5 కోట్ల పై చిలుకు ధర గల లగ్జరీ ఇండ్లకూ 80శాతం గిరాకీ పెరిగింది. 2023లో కేవలం 8,641 యూనిట్ల ఇండ్లు విక్రయిస్తే, గతేడాది 15,532 యూనిట్లకు పెరిగాయి. పట్టణీకరణ, మౌలిక వసతుల అభివృద్ధితో ప్రీమియం ఇండ్లకు గిరాకీ ఎక్కువైంది. ప్రజల ఆదాయం పెరుగుదలతోపాటు జీవన ప్రమాణాల్లో మార్పులు కూడా లగ్జరీ ఇండ్లకు గిరాకీ పెరగడానికి కారణం అని జేఎల్ఎల్ ఇండియా తెలిపింది.

# సోలార్ పవర్‌తో నడిచే కారు వేవ్ ఇవా..ఇవీ స్పెషిఫికేషన్స్ !

**హైదరాబాద్:** పర్యావరణ పరిరక్షణ.. పెట్రోల్-డీజిల్ భారం తగ్గించుకునేందుకు ఆల్టర్నేటివ్ ఫ్యుయల్ వాహనాలు.. ప్రత్యేకించి ఎలక్ట్రిక్, హైబ్రీడ్ వాహనాల తయారీ మొదలైంది. తాజాగా సోలార్ పవర్‌తోనూ నడిచే కారు కూడా వచ్చేసింది. ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో వేవ్ మొబిలిటీ శనివారం సోలార్ పవర్‌తో నడిచే తన ఇవా కారును ఆవిష్కరించింది.వేవ్ ఇవా కారు మూడు వేరియంట్లు నోవా స్టెల్లా వెగా వేరియంట్లలో లభిస్తుంది. ఈ కారు ధర రూ.3.25 లక్షల (ఎక్స్ షోరూమ్) ఉంటుంది. కారు సబ్‌స్క్రిప్షన్‌లు ప్రారంభం అయ్యాయి. బ్యాటరీ ధర రూ.3.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) ఉంటుంది. అంటే కారు ధర రూ.6 లక్షల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. ఈ ధరలు తొలి 25 వేల మంది కస్టమర్లకు మాత్రమే పరిమితం అని వేవ్ తెలిపింది.తొలుత 2023 ఎక్స్‌పోలోనే వేవ్ మొబిలిటీ తన సౌర విద్యుత్ వినియోగ కారు ఇవా ఆవిష్కరించింది. పట్టణ ప్రాంతాల్లో పర్యటించే వారికి సుస్థిరమైన ట్రావెలింగ్ ఆప్షన్‌గా ఈ కారు ఉంటుంది. సింగిల్ చార్జింగ్‌తో 250 కి.మీ దూరం ప్రయాణిస్తుంది కారు. సౌర విద్యుత్‌తో పని చేయడం వల్ల అదనంగా 3,000 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంటుంది కారు. వేవ్ ఇవా కారు హై ఓల్టేజ్ పవర్‌ట్రైన్ మోటారుతో వస్తోంది. సూపర్ ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యంతో కేవలం ఐదు నిమిషాల చార్జింగ్‌తో 50 కి.మీ దూరం అదనంగా ప్రయాణించొచ్చు.ఇందులో స్మార్ట్ ఫోన్ ఇంటిగ్రేషన్, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్‌డేట్స్, రిమోట్ మానిటరింగ్, వెహికల్ డయాగ్నిసిస్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఖర్చులు తగ్గించేలా లైట్ వెయిట్ డిజైన్‌తో వస్తోంది కారు.



ఎంజీ కామెట్ ఈవీ వేవ్ ఇవా గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు. అర్బన్ మొబిలిటీ అవసరాలు తీర్చుకోవడానికి ఉపకరిస్తుంది. సగటున ప్రతి రోజూ 35 కి.మీ దూరం ప్రయాణించొచ్చు. మోడర్న్ ఫ్యామిలీకి కోసం ఇన్నోవేషన్‌తో రూపొందించిన అర్బన్ వెహికల్ ఇది అని వేవ్ మొబిలిటీ సీఈఓ కం కో ఫౌండర్ నీలేశ్ బజాజ్ చెప్పారు.

# ఒత్తిడి, ఆందోళన తగ్గి హ్యాపీగా ఉండాలా.. అయితే ఇలా చేయండి..!

**హైదరాబాద్:** ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా నిత్యం చాలా మంది అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలతోనూ చాలా మంది సతమతం అవుతున్నారు. దీంతో చాలా మంది డిప్రెషన్ బారిన పడుతున్నారు. అలాంటి వారికి ఏం చేయాలో అర్థం కావడం లేదు. దీంతో కొందరు క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలా ఆత్మహత్య చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు సైతం చెబుతున్నాయి. అయితే అధిక శాతం ఆత్మహత్యలకు ఒత్తిడే ప్రధాన కారణమని మానసిక వైద్యులు కూడా చెబుతున్నారు. కనుక ఒత్తిడి లేదా ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను పలు ఆరోగ్య చిట్కాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించే ఆ ఆరోగ్య చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.ఒత్తిడిని



తగ్గించేందుకు ధ్యానం ఎంతో గొప్పగా పనిచేస్తుంది. చాలా మంది దీనిపై దృష్టి సారించరు. కానీ ఒత్తిడికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. రోజూ కనీసం 10 నిమిషాల పాటు ధ్యానం చేస్తే చాలు, అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. నిర్మానుష్య ప్రదేశంలో లేదా పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు ధ్యానం చేయాలి. చుట్టూ ఉన్న పరిసరాలను కాసేపు మరిచిపోవాలి. ధ్యాసనంతా శ్వాసపైనే పెట్టాలి. ఇలా రోజూ ధ్యానం చేస్తుంటే ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, మనస్సు రిలాక్స్ అవుతుందని, ఎలాంటి ఆందోళనలు దరిచేరవని అంటన్నారు.వ్యాయామం..ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ధ్యానంతోపాటు వ్యాయామం కూడా మనల్ని మానసికంగా ఆరోగ్యంగా ఉంచుతుందని వైద్యులు చెబుతున్నారు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే మూడ్ మారుతుంది. బరువైన వ్యాయామాలు చేయాల్సిన పనిలేదు. 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేసినా చాలు ప్రయోజనం పొందవచ్చని, దీంతో మూడ్ మారి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని అంటున్నారు. అలాగే ఒత్తిడి నుంచి దూరమవ్వాలంటే పోషిస్తుంది.

# సిరాజ్‌కు బీసీసీఐ అన్యాయం.. నమ్మించి నట్టేట ముంచారు

మహ్మద్ సిరాజ్.. టీమిండియాకు చాలా కీలక ఆటగాడు. గత కొన్నేళ్లుగా భారత జట్టు పేస్ దళంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ప్లేయర్. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థుల ఆట కట్టిస్తూ జట్టుకు ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో విజయాలు అందించాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి హవాలో అతడికి అంతగా గుర్తింపు రాలేదు. కానీ కొన్నాళ్ల కింద వరకు అతడు వరల్డ్ నంబర్ వన్ ర్యాంక్ బౌలర్‌గా ఉన్నాడనే విషయం చాలా మందికి తెలియదు. మూడు ఫార్మాట్లలోనూ రెగ్యులర్ ప్లేయర్‌గా ఉన్న సిరాజ్ ప్రతిభ, సేవల్ని ఎంత మెచ్చుకున్నా తక్కువే. అలాంటోడికి అన్యాయం జరిగింది. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..షమి ఇన్.. సిరాజ్ ఔట్!ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును తాజాగా ప్రకటించారు. సారథి రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్క్వాడ్‌ను అనౌన్స్ చేశారు. 15 మంది సభ్యుల ఈ జట్టుకు హిట్‌మ్యాన్ కెప్టెన్‌గా,



శుబ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. గాయంతో ఇబ్బంది పడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఈ జట్టుకు సెలెక్ట్ అయ్యాడు. సర్జరీ తర్వాత కమ్‌బ్యాక్ ఇస్తున్న వెటరన్ పేసర్ మహ్మద్ షమి కూడా ఈ స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ గత కొన్నాళ్లుగా వన్డే టీమ్‌లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్‌ను మాత్రం సెలెక్ట్ చేయలేదు. దీంతో అతడి అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ఇదా ప్రతిఫలం?వన్డేల్లో నంబర్ వన్ బౌలర్‌గా కొన్నాళ్లు అందర్నీ హడలెత్తించాడు సిరాజ్. అటు టీ20లు, ఇటు టెస్టుల్లోనూ అదరగొడుతూ వచ్చాడు. ఫామ్, ఫిట్‌నెస్.. ఇలా ఏది చూసుకున్నా అతడికి అతడే సాటిలా ఉన్నాడు. అలాంటోడ్ని చాంపియన్స్ ట్రోఫీకి సెలెక్ట్ చేయకపోవడం వివాదాస్పదంగా మారింది. వన్డే టీమ్‌లో ఇన్నాళ్లూ కంటిన్యూ చేసి చివరికి ఇలా హ్యాండ్ ఇవ్వడం ఏంటంటూ సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అతడ్ని నమ్మించి మోసం చేశారంటూ ఫైర్ అవుతున్నారు. సిరాజ్ పడిన కష్టానికి ఇదా ప్రతిఫలం? అని క్వశ్చన్ చేస్తున్నారు. బీసీసీఐ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని.. జట్టులోకి సిరాజ్‌కు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.


# ఇష్టం ఉన్నా రంజీలు ఆడలేకపోతున్న కోహ్లీ.. అడ్డుకుంటోంది ఎవరు..



టీమిండియా సీనియర్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌లో ఉన్నాడు. అతడి బ్యాటింగ్‌లో కాన్ఫిడెన్స్ కనిపించడం లేదు. మునుపటి ఉత్సాహం, విశ్వాసం లోపిస్తున్నాయి. అందుకే తన బలమైన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ షాట్ ఆడి వరుసగా 8 సార్లు ఔట్ అయ్యాడు. అయితే వైఫల్యాల నుంచి బయటపడాలని భావిస్తున్న విరాట్.. అందుకు దేశవాళీల బాట పట్టాలని భావించాడు. రంజీ ట్రోఫీ మ్యాచులతో తిరిగి ఫామ్‌ను అందుకోవాలని అనుకున్నాడు. అందుకు తగ్గట్లే ఢిల్లీ జట్టుతో కలసి ప్రాక్టీస్ కూడా ఆరంభించాడు. అయితే హఠాత్తుగా రంజీలకు అతడు దూరమనే వార్త బయటకు వచ్చింది. మరి.. ఫుల్ ఫిట్‌గా ఉన్న కోహ్లీ.. రంజీల్లో ఆడాలని అనుకున్నా ఎందుకు దూరమయ్యాడనేది ఇప్పుడు చూద్దాం..అదే రీజన్!రంజీల్లో ఆడాలని కోహ్లీ ఎంతో ఆసక్తి చూపించాడు. 2012 నుంచి ఈ టోర్నమెంట్‌కు దూరంగా ఉన్న విరాట్.. తిరిగి ఫామ్‌ను అందుకునేందుకు ఇదే సరైన వేదిక అని భావించాడు. అందుకోసం ప్రాక్టీస్ మొదలుపెట్టి హుషారుగా సిద్ధమయ్యాడు. అయితే గాయం కారణంగా అతడు ఈ టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. మెడ నొప్పి కారణంగా ఈ టోర్నీలో ఆడలేనంటూ భారత క్రికెట్ బోర్డుకు కోహ్లీ సమాచారం అందజేశాడని తెలుస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టైమ్‌లోనే ఈ నొప్పితో విరాట్ బాధపడ్డాడట. అక్కడ ఎలాగోలా ఆడేసిన కింగ్.. సిడ్నీ టెస్ట్ ముగిసిన 3 రోజుల తర్వాత జనవరి 8న ఇంజక్షన్ తీసుకున్నాడని బీసీసీఐ వర్గాల సమాచారం.ఆఖరి క్షణంలో..!మెడనొప్పి కారణంగా సౌరాష్ట్రతో ఢిల్లీ ఆడే తదుపరి మ్యాచ్‌కు కోహ్లీ దూరమయ్యాడు. మరో స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా మోచేయి నొప్పి వల్ల కర్ణాటక ఆడే నెక్స్ట్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండనని బోర్డుకు స్పష్టం చేశాడని తెలుస్తోంది. రాహుల్ సంగతి అటుంచితే.. కోహ్లీ రంజీలు ఆడకపోవడం మీద భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అతడికి ఆడాలనే అనుకున్నా ఎవరైనా కావాలనే అడ్డుకున్నారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిన్నటి వరకు ప్రాక్టీస్ చేస్తూ హుషారుగా ఉన్నోడు ఒక్కసారిగా గాయం కారణంతో వైదొలగడం ఏంటని సందేహిస్తున్నారు. అయితే మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా లాంటి స్టార్లంతా రంజీ బరిలోకి దిగేందుకు ప్రిపేర్ అవుతున్నారు. మరి.. విరాట్ చివరి క్షణంలో రంజీల నుంచి వైదొలగడానికి గాయమే కారణమా? లేదా అతడ్ని ఎవరైనా ఆపేశారా? అనే దానికి కాలమే సమాధానం చెప్పాలి.

# కనుల పండుగ.. క్రీడా అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ :** క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనంగా సత్కరించారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డుల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ షూటర్ మను భాకర్, వరల్డ్ చెస్ చాంపియన్ గుకేశ్‌లతో పాటు హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్స్ విజేత ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. వీరికి సర్టిఫికెట్, మెడల్‌తో పాటు తలా రూ.25 లక్షల రివార్డు దక్కుతుంది. అలాగే 32 మంది అథ్లెట్లు అర్జున అవార్డును అందుకోగా, ఐదుగురు ద్రోణాచార్య స్వీకరించారు. తెలంగాణకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జివాంజితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ జ్యోతి యర్రాజిలకు అర్జున దక్కింది. దీప్తి అవార్డును స్వీకరించగా, జ్యోతి శిక్షణ నిమిత్తం దక్షిణాఫ్రికాలో ఉండడంతో వేడుకకు హాజరుకాలేకపోయింది. ఈ పురస్కారంతో పాటు రూ.15 లక్షల రివార్డు వీళ్లకు



దక్కనుంది.రాష్ట్రపతి చేతులమీదుగా క్రీడా పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని పారా అథ్లెట్ దీప్తి జివాంజి తెలిపింది. క్రీడల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకునేందుకు ఈ అవార్డు దోహదం చేస్తుందని దీప్తి వెల్లడించింది. ఇక, అర్జున అందుకున్న మన క్రీడారత్నం, వరంగల్ ముద్దుబిడ్డ దీప్తికి అభినందనలు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. గతేడాది పారిసలో జరిగిన పారాలింపిక్స్‌లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో దీప్తి కాంస్య పతకం గెలుచుకొని చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.అర్జున అవార్డు కోసం దశాబ్దాలుగా ఆయన పోరాటానికి ఫలితం దక్కింది. పారాలింపిక్స్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించిన 80 ఏళ్ల మురళీకాంత్ పేట్కర్ చివరకు అర్జున అవార్డు (లైఫ్‌టైమ్) అందుకున్నాడు. అయితే ఈ సందర్భంలో అంతటా భావోద్వేగం చోటుచేసుకుంది. 1965లో పాకిస్థాన్‌తో యుద్ధంలో పేట్కర్‌కు బుల్లెట్ గాయం తగిలి నడుం కింది భాగానికి వైకల్యం ఏర్పడింది. ఆ తర్వాత 1972 పారాలింపిక్స్ స్విమ్మింగ్‌లో అతను స్వర్ణం సాధించాడు. ఆహూతుల హర్షధ్వానాల మధ్య అతను చేతి కర్రల సహాయంతో అవార్డును స్వీకరించేందుకు రాగా, రాష్ట్రపతి స్వయంగా ముందుకు వచ్చి పేట్కర్‌ను ఆకట్టుకుంది.

# అమ్మాయిలూ.. అదరగొట్టాలి

కౌలాలంపూర్: భారత కొత్తతరం మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా నిరూపించుకోవాలనుకుంటున్నారు. శనివారం నుంచి మలేసియాలో అండర్-19 టీ20 వరల్డ్‌కప్ ఆరంభం కాబోతోంది. 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి మెగా టోర్నీలో షఫాలీ వర్మ నేతృత్వంలోని భారత జట్టు విజేతగా నిలిచింది. ఈసారి నికీ ప్రసాద్ కెప్టెన్సీలో టీమ్ చెలరేగి రెండో టీ20 వరల్డ్‌కప్‌ను సైతం ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా, వీటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్ నుంచి టాప్-3 జట్లు సూపర్ సిక్స్ దశకు వెళతాయి. ఆ తర్వాత రెండు సూపర్ సిక్స్ గ్రూపుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీసలో తలపడతాయి. ఫిబ్రవరి 2న ఫైనల్ జరుగుతుంది. ఇక భారత జట్టు గ్రూప్ 'ఎ'లో ఉండగా శ్రీలంక, వెస్టిండీస్, మలేసియా ఇతర జట్లు. ఆదివారం విండీసతో జరిగే పోరుతో భారత్ తమ టైటిల్ వేట ఆరంభిస్తుంది. అయితే శనివారం జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌ల్లో ఆసీస-స్కాట్లాండ్, ఇంగ్లండ్-




ఐర్లాండ్, సమోవా-నైజీరియా, బంగ్లాదేశ్-నేపాల్, పాకిస్థాన్-యూఎసఏ, న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.భారత్ షెడ్యూల్ జనవరి 19 వెస్టిండీస్‌తో జనవరి 21 మలేసియాతో జనవరి 23 శ్రీలంకతో మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 12 గం. నుంచిగత నెలలో జరిగిన అండర్-19 ఆసియాకప్‌లో హైదరాబాదీ జి.త్రిష విశేషంగా రాణించింది. దీంతో ఆమె వరుసగా రెండోసారి ఈ మెగా టోర్నీలో చోటు దక్కించుకుంది. టాపార్డర్‌లో త్రిష దూకుడు జట్టుకు ఉపయోగపడగలదు. అలాగే స్పిన్ విభాగంలో పరునిక సిసోడియా, సోనమ్ యాదవ్, ఆయుషి శుక్లా కీలకం కానున్నారు. జట్టులో మరో ఇద్దరు తెలుగమ్మాయిలు కేసరి ధ్రుతి, షబ్నమ్‌లకు కూడా చోటు దక్కడం విశేషం.

## చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ప్రకటన.. బుమ్రా ఫ్యూచర్ తేల్చేశారు



ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీలో తలపడే భారత జట్టును తాజాగా ప్రకటించింది భారత క్రికెట్ బోర్డు. సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ కలసి స్క్వాడ్‌ను అనౌన్స్ చేశారు. 15 మందితో కూడిన ఈ జట్టును హిట్‌మ్యాన్ సారథిగా ముందుండి నడిపించనున్నాడు. యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టీమ్‌లో ఇంకా ఏయే ఆటగాళ్లు ఉన్నారు? పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా స్క్వాడ్‌లో ఉన్నాడా? లేదా? అనేది ఇప్పుడు చూద్దాం..ఆ ఇద్దరికీ నో చాన్స్!చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఉన్నారు. వీళ్లతో పాటు సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, స్టైలిష్ ప్లేయర్లు కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ టాపార్డర్‌లో ఉన్నారు. పేస్ ఆల్‌రౌండర్ కోటాలో హార్దిక్ పాండ్యా చోటు దక్కించుకున్నాడు. వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్‌ను తీసుకున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా ఎంపికయ్యారు. ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌ను తీసుకున్నారు. మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్‌తో కలసి పేస్ అటాక్‌ను నడిపించనున్నాడు జస్‌ప్రీత్ బుమ్రా. ఈ జట్టులో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. రంజీల్లో అదరగొడుతున్న కరుణ్ నాయర్‌నూ సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు.

ఇవీ చదవండి:ఇష్టం ఉన్నా రంజీలు ఆడలేకపోతున్న కోహ్లీ.. అడ్డుకుంటోంది ఎవరు..సీఎస్‌కే బౌలర్ మ్యాజికల్ డెలివరీ.. బంతిని బొంగరంలా తిప్పేశాడుఐపీఎల్‌కు రోహిత్-కోహ్లీ దూరం.. స్టార్లపై ఉక్కుపాదంమరిన్ని క్రీడా, తెలుగు వార్తల కోసం క్లిక్ చేయండి

## సీఎస్‌కే బౌలర్ మ్యాజికల్ డెలివరీ.. బంతిని బొంగరంలా తిప్పేశాడు



క్రికెట్‌లో ఫార్మాట్ ఏదైనా టీమ్‌లో స్పిన్నర్ ఉండాల్సిందే. టెస్టుల్లో వీళ్ల హవా నడుస్తూ ఉంటుంది. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపై బ్యాటర్లతో ఓ ఆటాడుకుంటారు స్పిన్నర్లు. వన్డేల్లోనూ వీళ్ల ప్రాధాన్యతను కొట్టిపారేయలేం. అయితే టీ20 క్రికెట్ మాత్రం స్పిన్నర్లకు కఠిన సవాల్‌ను విసురుతూ ఉంటుంది. బ్యాటర్లు భారీ షాట్లతో బాదుతుంటారు కాబట్టి వాళ్లను ఆపడం చాలా కష్టం. పొట్టి క్రికెట్ కోసం ఎక్కువగా ఫ్లాట్ పిచ్‌లను రెడీ చేస్తారు. కాబట్టి ఎక్కువగా స్పిన్నర్లను టీమ్‌లోకి తీసుకోవడానికి కెప్టెన్స్ ఇష్టపడరు. అయితే కొందరు స్పిన్నర్లు మాత్రం టాప్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొడుతుంటారు. మ్యాజికల్ డెలివరీస్‌తో బ్యాటర్లకు దడ పుట్టిస్తారు.పిచ్, బ్యాటర్, కండీషన్స్ లాంటివి పట్టించుకోకుండా స్టన్నింగ్ డెలివరీస్‌తో భయపెట్టే స్పిన్నర్లు ఇంకా క్రికెట్‌లో ఉన్నారు. అలాంటి వారికి ఆఫ్ఘానిస్థాన్ పెట్టింది పేరు. అక్కడి నుంచి రషీద్ ఖాన్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలర్ వచ్చాడు. అదే గడ్డ నుంచి వచ్చిన లెఫ్టార్మ్ స్పిన్నర్ నూర్ అహ్మద్ కూడా ప్రపంచ క్రికెట్‌లో తడాఖా చూపిస్తున్నాడు. తాజాగా సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఓ బ్యూటిఫుల్ డెలివరీతో అందర్నీ మెస్మరైజ్ చేశాడు. గుడ్ లెంగ్త్‌లో ఆఫ్ సైడ్ అతడు వేసిన డెలివరీ కాస్తా పాములా మెలికలు తిరుగుతూ లోపలి వైపునకు దూసుకొచ్చింది. బొంగరంలా తిరుగుతూ దిశను మార్చుకొని బ్యాట్‌ను ఛేదించుకొని వెళ్లి వికెట్లను గిరాటేసింది. దీంతో షాకైన బ్యాటర్ ఏం జరిగిందంటూ చూస్తూ ఉండిపోయాడు. ఈ ఔట్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. దీన్ని చూసిన నెటిజన్స్.. వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఈ చెన్నై సూపర్ కింగ్స్ స్పిన్నర్ ప్రత్యర్థులను వణికించడం ఖాయమని అంటున్నారు. ఇలాంటి పిచ్ మీదే ఇంత స్పిన్ చేస్తున్నోడు.. చెపాక్ వికెట్ మీద విశ్వరూపం చూపిస్తాడని చెబుతున్నారు.


## రంజీల్లో ఆడతారా..? టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చెప్పాడంటే..?

బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీ ఆడనున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ముంబయి-జమ్మూ కశ్మీర్ జట్ల మధ్య జరిగే రంజీ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. అయితే, అంతర్జాతీయ క్యాలెండర్‌లోని బిజీ షెడ్యూల్ కారణంగా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సమయం దొరకడం కష్టమని తెలిపాడు. దేశీయ రెడ్‌బాల్ టోర్నీలను ఏ క్రికెటర్ తేలిగ్గా తీసుకోరని రోహిత్ పేర్కొన్నాడు. చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు శనివారం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి రోహిత్ మీడియా ముందుకు వచ్చాడు.



ఈ సందర్భంగా రంజీ ట్రోఫీలో ఆడతారా? అన్న ప్రశ్నకు రోహిత్ సానుకూలంగా స్పందించాడు. గత ఆరేడు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను పరిశీలిస్తే తాము 45 రోజులుగా ఇంట్లో కూర్చోలేదని చెప్పాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ మ్యాచులు లేనప్పుడు మాత్రమే విశ్రాంతి దొరికేదని తెలిపాడు. డొమెస్టిక్ సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమై.. మార్చి వరకు కొనసాగుతుందని.. జాతీయ జట్టు తరఫున అన్ని ఫార్మాట్లలో ఆడని ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడొచ్చని చెప్పాడు. తన గురించి చెప్పాల్సి వస్తే.. తాను 2019 నుంచి క్రమం తప్పకుండా టెస్ట్ క్రికెట్‌ను ఆడుతూ వచ్చానని టీమిండియా కెప్టెన్ తెలిపాడు.ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ సమయం ఉంటుందని.. అంతర్జాతీయ క్రికెట్‌ను క్రమం తప్పకుండా ఆడుతున్న సమయంలో తమని తాము రిఫ్రెష్ చేసుకోవడం కొంత సమయం అవసరమని అభిప్రాయపడ్డాడు. దేశీయ క్రికెట్‌ని ఎవరూ తక్కువగా తీసుకోవడం లేదని స్పష్టం చేశాడు.

## ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే.. ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం.. షమీకి ఛాన్స్..!



వచ్చే నెల ఇంగ్లాండ్ జరిగే మూడు వన్డేల సిరీస్ భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటి ంచింది. చాంపియన్స్ ట్రోఫీ ముందు జరిగే వన్డే సిరీస్‌లో సెలక్షన్ కమిటీ కేఎల్ రాహుల్ జట్టులో చోటు కల్పించింది. ఇటీవల ఇం గ్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత టీ20ల్లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ వన్డే జట్టులోనూ అవకాశం ఇచ్చింది. జనవరి 22 నుంచి భారత్-ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగనున్నది. సూర్యకుమార్ యాదవ్ టీమిండియాను నడిపించనున్నాడు.బుమ్రా ఆడేది కష్టమే..?ఇక వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తాడు. వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచులకు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పావలా శ్యామలకు ఆర్థిక సాయం చేసిన పూరి జగన్నాథ్ కొడుకు



రంగస్థల నటిగా ఎంట్రీ ఇచ్చి హాస్యనటి, సహాయనటిగా ఎన్నో తెలుగు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది సీనియర్ నటి పావలా శ్యామల అయితే శ్యామల ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం అస్సలు బాగోలేదు. అనారోగ్య పరిస్థితులతో సినీ ఇండస్ట్రీకి దూరమైన ఆమె కష్టంగా జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనకు సాయం చేయండి అంటూ తెలుగు సినీ ప్రముఖులను ఆమె వేడుకుంది. అయ్యా.. 50 ఏండ్లుగా కష్టపడి నటిగా బ్రతికాను. ఈ మూడు ఏండ్ల నుంచి నా పరిస్థితి ఎలా అయ్యిందో అందరికీ తెలుసు. ఈ విషయం చాలా ఇంటర్వ్యూలలో కూడా చెప్పాను. కానీ ఎవరు స్పందించలేదు. ఎలాగో ఇంతవరకు వచ్చాను. ఇప్పుడు కొన ఊపిరితో ఉన్నాను. చిరంజీవితో ప్రభాస్‌తో.. మహేశ్ బాబు, ఎన్టీఆర్ ఇలా పెద్ద పెద్ద హీరోల అందరితో చేసి.. ఆఖరికి ఆత్మహత్య చేసుకునే స్థితిలో ఉన్నాను. ట్రీట్మెంట్ చేయించుకోలేక అవస్థగా ఉన్నాను. నన్ను ఇలానే వదిలేసి ఆత్మహత్య చేసుకునేలాగా చేస్తారా.. దయచేసి తనకు సాయం చేయండంటూ శ్యామల తన ఆవేదన వ్యక్తం చేసింది.అయితే శ్యామల పరిస్థితి తెలుసుకున్న పూరి జగన్నాథ్ కొడుకు ఆకాశ్ జగన్నాథ్ ఆమెని అర్థిక సాయాన్ని అందించాడు. ప్రస్తుతం శ్యామల ఉంటున్న తెలుసుకున్నాడు.

# ఉగాది నుంచి 'గద్దర్' తెలంగాణ చలనచిత్ర అవార్డులు..!



ఈ ఏడాది ఉగాది పండుగ నుంచి గద్దర్ చలనచిత్ర అవార్డుల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాటు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గద్దర్ అవార్డుల కమిటీశనివారం సమావేశం జరిగింది. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ నిబంధనలపై కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు.జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని భట్టి సూచించారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఫీచర్ సినిమాలు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు తదితర వివిధ నిర్ణయించారు.

## క్షమాపణ చెబితే సరిపోదు.. జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన మాధవీలత

బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం రోజురోజుకీ ముదురుతూనే ఉంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలకు మాధవీలత ఉపక్రమించింది. ఆయనపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఫిర్యాదు చేశారు. తన కంప్లయింట్ కాపీని మా ట్రెజరర్ శివబాలాజీకి అందజేశారు.ప్రభాకర్ రెడ్డి తన గురించి దారుణంగా మాట్లాడారని మాధవీలత అన్నారు. సినిమా వాళ్లపై ఆరోపణలు చేయడం సరైనది కాదు.. ఆయన క్షమాపణలు చెబితే సరిపోదని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తనపై జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సినీ పరిశ్రమ ఖండించలేదు కాబట్టే ఫిలిం ఛాంబర్, మాలో ఫిర్యాదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మాలో ఫిర్యాదు చేయడానికి ముందు ఇన్‌స్టాగ్రామ్‌లోనూ మాధవీలత స్పందించారు. న్యాయం కోసం నా పోరాటం అంటూ పోస్టు పెట్టారు.



అసలు వివాదమేంటి?అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు.జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని రిలీజ్ చేశారు.

# మాకు ఆస్తి గొడవలు లేవు : మంచు మనోజ్



కుటుంబ వివాదాల నేపథ్యంలో నటుడు మంచు మనోజ్ నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలిసిన విషయం తెలిసిందే. జల్‌పల్లిలోని తన నివాసాన్ని కొందరు ఆక్రమించుకున్నారని.. తన ఆస్తుల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరుతూ.. కొన్ని రోజుల క్రితం మోహన్ బాబుజిల్లా మేజిస్ట్రేట్‌ని ఆశ్రయించారు. అయితే మోహన్ బాబు ఫిర్యాదు మేరకు జల్‌పల్లిలో నివాసం ఉంటున్న మనోజ్‌కు కలెక్టర్ నోటీసులు పంపించారు.దీంతో ఈ ఫిర్యాదుకు సంబంధించి కలెక్టర్ ముందు విచారణకు నేడు హాజరు అయ్యాడు మనోజ్. అయితే విచారణ అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడుతూ.. మాకు ఆస్తి గొడవలు లేవని తెలిపాడు. నేను కుర్చోని మాట్లాడుదాం అని చాలా రోజుల నుంచి అడుగుతున్నాను. కానీ ఎవరు స్పందించట్లేదు. ఎవరికి భయపడి నేను పారిపోవట్లేదు. మీరు ఎక్కడికి పిలిచిన వస్తాను. ఇది ఆస్తి కోసం కాదు. మా విద్యాసంస్థల విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. వారికోసం మాట్లాడుతున్నాను. ఈ పోరాటం నా స్టూడెంట్స్ కోసం.. నా బంధువుల కోసం.. నా ప్రజల కోసం అని తెలిపారు.

# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్..! దుర్గ్‌లో అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్..!



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్ పై కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సైఫ్‌పై దాడి చేసిన నిందితుడిని ఛత్తీస్‌గఢ్‌లో ఆర్పీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. షాలిమార్ జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో ప్రయాణిస్తుండగా దుర్గ్ ఆర్పీఎఫ్ అదుపులోకి తీసుకున్నది. ముంబయి పోలీసులు ఆర్పీఎఫ్ పోలీసులకు పంపారు. ఈ క్రమంలోనే ఆర్పీఎఫ్ పోలీసులు సదరు వ్యక్తిని ఆర్పీఎఫ్ అదుపులోకి తీసుకొని వీడియోకాల్ ద్వారా నిందితుడి గుర్తింపు ధ్రువీకరించారు. ప్రస్తుతం అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుడి ముంబయి నుంచి బిలాస్‌పూర్‌కు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్నాడు.బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడి ఓ వ్యక్తి దాడి చేశాడు. ఈ క్రమంలో ముంబయి పోలీసులు దుర్గ్ ఆర్పీఎఫ్ ఓ ఫొటో పంపారని.. దాని ఆధారంగా షాలిమార్ జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో ఓ అనుమానాస్పద యువకుడిని అదుపులోకి తీసుకున్నామని ఆర్పీఎఫ్ ఇన్‌చార్జి సంజీవ్ సిన్హా తెలిపారు. ఆ యువకుడి పేరు ఆకాశ్ కైలాష్ కనౌజియా అని, అతని స్వస్థలం ముంబయి అని తెలిపారు. జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో బిలాస్‌పూర్ వెళ్తున్నాడని.. టిల్డా నెవ్రాలో తెలిసినవారి ఇంటికి వెళ్తున్నానని ఆర్పీఎఫ్ పోలీసులకు తెలిపాడు. ఈ క్రమంలో ముంబయి పోలీసులు రాత్రి 8 గంటల వరకు రాయ్‌పూర్ విమానాశ్రయానికి చేరుకుంటారు.

## నాని ప్రొడక్షన్‌లో ప్రియదర్శి 'కోర్టు'.. విడుదల తేదీ ఖరారు..!




టాలీవుడ్ నటుడు నేచురల్ స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టర్ పతాకంపై వస్తున్న తాజా చిత్రం కోర్ట్ స్టేట్ వర్సెస్ ఏ నోబడీ అనేది ఉపశీర్షిక. ఈ సినిమాలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. నూతన దర్శకుడు రామ్ జగదీశ్‌తెరెకెక్కించనున్నారు. ప్రశాంతి ఈ సినిమాను నిర్మిస్తుంది. గత ఏడాది ఆగష్టులో షూటింగ్ స్టార్ట్ చేసిన ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఉగాది పండుగా కానుకగా మార్చి 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను పంచుకుంది."నువ్వు మరి నేను అనుకున్నంత ఎదవవు ఏం కాదు. అంటే ఎంతో కొంత ఎదవనే అంటావు. ఏ కాదా.. సర్లే ఉండు.. నేను వెళ్లాలి.. హాలో హాలో.. నీ పేరు ఏంటి.. జాబిలి.. మరి నీ పేరు".. అంటూ బ్యాక్‌గ్రౌండ్ వాయిస్‌తో ఈ వీడియో ప్రారంభమైంది. వీడియో చూస్తుంటే.. అన్యాయంగా ఓ కేసులో ఇరుక్కుపోయిన ఓ పేదింటి కుర్రాడు న్యాయం కోసం పోరాడే కథతో ఈ సినిమా రాబోతుంది. ఇందులో ప్రియదర్శి లాయర్ పాత్రలో నటించబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, శ్రీదేవికీలక పాత్రలు పోషిస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861